epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

SAMAYAM



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131



సంపుటి : 18 సంచిక : 257 | ఎడిటర్ : విక్రం కుమార్ | సోమవారం 26, మే 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5


# ఉత్తమ పాలనా విధానాలు ఆచరించండి

**• రైజింగ్ నార్త్ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ప్రధాని**

- వికసిత భారత్‌కు అవి సోపానాలు
- కులగణనతో వృద్ధి పథంలోకి బడుగులు
- కుల రాజకీయాలపై నమ్మకం లేదు
- ఎన్డీయే సీఎంల సమావేశంలో మోదీ
- ప్రధాని నేతృత్వాన్ని కొనియాడిన ముఖ్యమంత్రులు

**మే 25, సమయం న్యూస్, ఢిల్లీ:** దేశంలో ఎన్డీయే కూటమి పాలిత రాష్ట్రాలు ఉత్తమ పాలనా విధానాలను ఆచరించి, వికసిత భారత్ లక్ష్యాలు సాకారమయ్యేందుకు దోహదపడాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశంలో ఆయన ప్రసంగించారు. కూటమి పక్షాలు ఆయా రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఉత్తమ అభ్యాసాలపై చర్చకు సమావేశంలో ఎక్కువ సమయం కేటాయించారు. ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలు సహా సీఎంలు తమతమ రాష్ట్రాల్లో చేపట్టిన ఉత్తమ పాలనా విధానాలు, ప్రభావవంతమైన కార్యక్రమాలు, పథకాల గురించి వివరించారు. వీటిని అధ్యయనం చేసి, ఇతర చోట్ల కూడా అమలు చేసేందుకు వీలుగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఎన్డీయే రాష్ట్రాలు సమన్వయంతో చేసే ప్రయత్నాలు.. వికసిత భారత్ లక్ష్యాలను సత్వరం చేరుకునేందుకు దోహదపడతాయని

తరువాయి 2లో





## ఉక్రెయిన్‌పై అతి పెద్ద గగనతల దాడి

- 69 క్షిపణులు, 298 డ్రోన్లు ప్రయోగించిన రష్యా
- 12 మంది మృతి

2లో

# పదవులపై కదలిక

- త్వరలోనే పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించనున్న అధిష్ఠానం
- కేసీ వేణుగోపాల్‌తో సీఎం, పీసీసీ అధ్యక్షుడి చర్చలు
- మంత్రివర్గ విస్తరణపైనా సమాలోచనలు
- నేడు మరోసారి భేటీ

2లో



## కఠినంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష!

- తెలంగాణ నుంచి 28, 209 మంది హాజరు

హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఆదివారం జరిగిన సివిల్స్ ప్రాథమిక పరీక్ష కఠినంగా ఉందని అభ్యర్థులు, నిపుణులు చెబుతున్నారు. అంశాలపై లోతైన, విశ్లేషణాత్మక పరిజ్ఞానాన్ని పరీక్షించేలా ప్రశ్నలున్నాయని పేర్కొన్నారు. 100 ప్రశ్నల్లో అత్యధికంగా చరిత్ర, ఇండియన్ పాలిటీ నుంచి 16 చొప్పున, ఆర్థికం సామాజిక అంశాలపై 15, జాగ్రఫీ 14, పర్యావరణం 13, వర్తమాన వ్యవహారాలు 12, జనరల్ సైన్స్ 9, జనరల్ నాలెడ్జి నుంచి 5 ప్రశ్నలు వచ్చాయని సివిల్స్ నిపుణుడు గోపాలకృష్ణ తెలిపారు. కేవలం ఏడాదిపాటు సన్నద్ధమైన వారికి ఈసారి పరీక్ష మరింత కఠినంగా ఉందని ఆయన తెలిపారు. మధ్యాహ్నం జరిగిన సీశాట్ పేపర్ 2 కూడా కఠినంగా ఉందన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్‌లో పరీక్షలు నిర్వహించారు. హైదరాబాద్‌లో 43,676 మందికి 25,787 మంది, వరంగల్‌లో 4,141 మందికి 2,422 మంది హాజరయ్యారు. మొత్తం 47,817 మందిలో 58(28,209)% మందే హాజరయ్యారు.






## కవిత వ్యాఖ్యలపై తొందరపడి స్పందించొద్దు!

- భారాస నాయకులకు కేటీఆర్ అంతర్గత సమాచారం
- కేసీఆర్‌తో భేటీ.. వివిధ అంశాలపై చర్చ
- రాజకీయ పరిణామాలు, కాళేశ్వరం కమిషన్ నోటీసులపైనా..

**మే 25, సమయం న్యూస్, ఢిల్లీ:** హైదరాబాద్: ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీ నాయకులెవరూ తొందరపడి స్పందించవద్దని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. ముఖ్య నాయకులకు అంతర్గతంగా సమాచారమిచ్చినట్లు తెలిసింది. ఎర్రవల్లిలోని నివాసంలో భారాస అధినేత కేసీఆర్‌తో ఆదివారం కేటీఆర్ భేటీ అయ్యారు. ఇటీవల కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ బయటకు వచ్చిన విషయం తెలిసిందే. దానిపై ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దయ్యాలున్నాయని, భారాసలో కోవర్టులను దూరం పెట్టాలని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్, కేటీఆర్‌ల భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. పార్టీలో అంతర్గత విభేదాలున్నాయంటూ జరుగుతున్న ప్రచారం, విమర్శలపై వారు చర్చించినట్లు సమాచారం. కవిత రాసిన లేఖ, అమెరికా పర్యటన నుంచి తిరిగివచ్చిన తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. ఈ తరహా ప్రచారానికి, విమర్శలకు, పార్టీలో వ్యక్తమయ్యే భిన్నాభిప్రాయాలకు తొందరపడి స్పందించాల్సిన అవసరం లేదని, ఈ విషయాలపై ఎక్కువగా చర్చిస్తే.. పార్టీ నాయకులు, కార్యకర్తల్లో అనవసరమైన గందరగోళం నెలకొనే

తరువాయి 2లో

## నీటిపై తేలుదాం.. గాల్లో విహరిద్దాం!



- రాష్ట్రంలో అందుబాటులోకి రానున్న సీ ప్లేన్ సేవలు
- తొలిదశలో అమరావతి, తిరుపతి, గండికోట నుంచి
- డీపీఆర్‌ల తయారీకి అనుమతులు

2లో

# 'ధరణి' మారినా అదే తీరు!

- లావాదేవీ రద్దు చేసుకున్న వారికి వెనక్కిరాని డబ్బులు
- విస్తుపోతున్న భూ యజమానులు

**మే 25, సమయం న్యూస్, హైదరాబాద్:** ఏదేని కారణంతో రిజిస్ట్రేషన్ రద్దు చేసుకుంటే.. లావాదేవీ కోసం చెల్లించిన రుసుం వెనక్కి రావడం లేదు. ఎవరిని అడగాలో తెలియక భూ యజమానులు

తరువాయి 2లో



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# పదవులపై కదలిక

హైదరాబాద్, ఢిల్లీ : ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) రాష్ట్ర కార్యవర్గానికి తుదిరూపు ఇస్తున్నారు. అతి త్వరలోనే కాంగ్రెస్ అధిష్ఠానం జాబితా ప్రకటించనుందని తాజా సమాచారం. పీసీసీ కార్యవర్గంతో పాటు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఆదివారం రాత్రి చర్చలు జరిపారు. పీసీసీ కార్యవర్గం ఖరారులో ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని వారు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణ, పార్టీ పదవులు ఆశిస్తున్న ముఖ్య నేతల గురించి చర్చించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ చేపడితే ఏయే సామాజిక వర్గాలకు పదవులు ఇవ్వాలనే అంశాన్ని సీఎం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు.

*** వర్కింగ్ ప్రెసిడెంట్లలో ఎమ్మెల్యే, ఎంపీ!**

పీసీసీ కార్యవర్గంలో తొలుత వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను మాత్రమే ప్రకటించే అవకాశాలున్నాయి. ఈ పదవులకు పోటీ ఎక్కువగా ఉంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా నలుగురు లేదా ఐదుగురికి అవకాశమివ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. వీరిలో ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీ ఉండవచ్చని తెలుస్తోంది. ఓసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కేటాయించే అవకాశముంది. ఎంపీల్లో బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం. తనకు ఏ పదవి ఇచ్చినా అంకితభావంతో పనిచేస్తానని బలరాం నాయక్ 'ఈనాడు'కు తెలిపారు. మంత్రి పదవులకు ఎక్కువ మంది పోటీపడుతుండటంతో అందులో సర్దుబాటు చేయలేని ఎమ్మెల్యేకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వడంపై చర్చలు సాగుతున్నాయి. జిల్లాలవారీగా 2017 నుంచి కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ కోసం పనిచేసిన ముఖ్యనేతల పేర్లు, వారి వివరాలను ఇప్పటికే ఏఐసీసీ సేకరించింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల అభిప్రాయాలను కూడా తీసుకుంది. ఎవరికి ఏ పదవి ఇవ్వాలనే అంశంపై అధిష్ఠానానికి ఇప్పటికే స్పష్టత ఉందని సీనియర్ నేతలు తెలిపారు. ఒక్కో పదవికి ముగ్గురి పేర్లను పీసీసీ ప్రతిపాదించినట్లు సమాచారం. ఏ ఒక్క సామాజికవర్గానికి రెండు పదవులు ఇవ్వకూడదనే విధానం అనుసరించనున్నారు. ఉదాహరణకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులను ఒకే సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి ఇవ్వరు.

*** మంత్రి పదవులకు పోటాపోటీ..**

మంత్రి పదవులకు ఒకే సామాజికవర్గానికి చెందిన పలువురు పోటీపడుతుండటంతో ఆ విషయంలో ఏం చేయాలనే దానిపై పార్టీ పరిశీలిస్తోంది. తెలంగాణలో మాదిగల జనాభా ఎక్కువగా ఉన్నా పదవులు తక్కువగా వచ్చాయని, మంత్రివర్గ విస్తరణలో తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందువల్ల మాదిగలకు మంత్రి పదవులు దక్కాలని వారు విన్నవించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు ఈ వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఒకరు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో తమ వర్గానికి న్యాయం జరగలేదని, మంత్రివర్గ విస్తరణలోనైనా సర్దుబాటు చేయాలని కోరినట్లు ఆయన వివరించారు. మంత్రివర్గ విస్తరణ చేపడితే బీసీ, ఎస్సీ, ఓసీ, మైనార్టీలకు ఒక్కో పదవి ఇచ్చే అవకాశాలను అధిష్ఠానం పరిశీలిస్తోంది. అయితే, ఒక్కో సామాజికవర్గంలోనే ఎక్కువ మంది పోటీపడుతుండటంతో వారిలో ఎవరికివ్వాలనే దానిపైనే చర్చలు సాగుతున్నట్లు పార్టీ వర్గాలు వివరించాయి.

*** తిరుగు ప్రయాణం విరమించుకొని ఢిల్లీలోనే..**

రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశానికి హాజరైన అనంతరం ప్రధాని మోదీ, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రిని కలిశారు. ఆదివారం రాత్రి వరకూ ఢిల్లీలోని అధికార నివాసంలోనే ఉన్నారు. రాష్ట్రానికి చెందిన పార్టీ ఎంపీలతో ఇష్టాగోష్ఠిగా సమావేశమయ్యారు. ఆదివారం రాత్రి 8 గంటలకు హైదరాబాద్ తిరిగి వెళ్లాల్సి ఉండగా.. ఆ తర్వాత కేసీ వేణుగోపాల్ అపాయింట్‌మెంట్ ఖరారవడంతో రాత్రి 9.30 గంటలకు బయలుదేరాలనుకున్నారు. కానీ, సమావేశం ముగిసిన తర్వాత హైదరాబాద్ ప్రయాణాన్ని విరమించుకొని ఢిల్లీలోనే ఉండిపోయారు. సోమవారం వేణుగోపాల్‌తో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ శాసనసభలో ఆమోదించిన బిల్లును కేంద్రానికి పంపిన నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సామాజిక న్యాయసదస్సు నిర్వహించబోతున్నారు. ఇందులో ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## కవిత వ్యాఖ్యలపై తొందరపడి స్పందించొద్దు!

(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలున్నాయని కేసీఆర్ పేర్కొన్నట్లు సమాచారం. పార్టీలో అంతర్గతంగా చర్చించుకోవాల్సిన అంశాలు ఇప్పటికే బహిర్గతమయ్యాయని, జరిగిన పరిణామాల పట్ల పార్టీ నాయకులెవరూ బహిరంగ వేదికలపై, టీవీల చర్చల్లో మాట్లాడొద్దని ఆయన సూచించినట్లు తెలిసింది. కేసీఆర్‌తో సమావేశం అనంతరం కేటీఆర్ తనకు సన్నిహితులైన నాయకులతో ఇదే విషయం చెప్పినట్లు సమాచారం. సామాజిక మాధ్యమాల్లో కవిత అనుకూలురు చేస్తున్న ప్రచారంపైనా కేసీఆర్, కేటీఆర్‌లు చర్చించినట్లు తెలిసింది.

**కాళేశ్వరం కమిషన్ నోటీసులపై న్యాయనిపుణులతో సంప్రదింపులు**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో గత నెల 27న జరిగిన పార్టీ రజతోత్సవ సభ అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు, వాటిపై భారాస స్పందిస్తున్న తీరుపై కేసీఆర్, కేటీఆర్‌లు చర్చించినట్లు సమాచారం. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై ఎలా స్పందించాలనే అంశంపైనా చర్చించినట్లు తెలిసింది. కమిషన్‌ను కలిసి నేరుగా సమాధానం ఇవ్వాలా? లేదా రాతపూర్వకంగా ఇవ్వాలా? అసలు ఇవ్వాలా? వద్దా? తదితర అంశాలపై న్యాయనిపుణులతో సంప్రదించి నిర్ణయం తీసుకోనున్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారాస తరఫున చేపట్టాల్సిన కార్యక్రమాలపై కేటీఆర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. రాబోయే రోజుల్లో పార్టీపరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, కార్యాచరణ, జూన్ రెండో వారంలో పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు తదితరాలూ చర్చలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. త్వరలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి, సభ్యత్వ నమోదుకు సంబంధించి మార్గదర్శకాలు ఇవ్వాలని కేసీఆర్ ఆదేశించినట్లు తెలిసింది. డిజిటల్ సభ్యత్వ నమోదుకు ఏర్పాట్లు, అందుకు రూపొందించిన యాప్‌నకు సంబంధించిన వివరాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు సమాచారం. పార్టీని బలోపేతం చేయడంపైనే ప్రధానంగా దృష్టి పెట్టాలని, అందుకు అనుగుణంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కేటీఆర్‌కు ఆయన సూచించినట్లు తెలిసింది.

**28న అమెరికాకు కేటీఆర్**

అమెరికాలోని డాలస్‌లో జూన్ 1న జరిగే పార్టీ రజతోత్సవ సభకు హాజరయ్యేందుకు ఈ నెల 28న కేటీఆర్ బయలుదేరి వెళ్లనున్నారు. డాలస్ సభలో ప్రసంగించాల్సిన అంశాలపై కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించినట్లు సమాచారం. ప్రవాస తెలంగాణవాసులతో జరపాల్సిన భేటీలపై కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకలను తెలంగాణ భవన్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే బాధ్యతను మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారికి అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది.

## ఉత్తమ పాలనా విధానాలు ఆచరించండి

(మొదటిపేజీ తరువాయి)

ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీనవర్గాలవారిని అభివృద్ధిపరమైన ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చేందుకు కులగణన ఓ ముందడుగు అవుతుందని, అయితే తమ ప్రభుత్వం కుల రాజకీయాలను నమ్మబోదని చెప్పారు. అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి మాత్రం ప్రాధాన్యమిస్తామన్నారు. ''రక్షణరంగంలో దేశం సాధించిన స్వయం సమృద్ధికి ఆపరేషన్ సిందూర్ విజయం ఒక తార్కాణం. ఇలాంటి అంశాలపై మాట్లాడేటప్పుడు ఎక్కడా హద్దు మీరొద్దు. ఈ ఆపరేషన్లో సైనిక బలగాలు ఎంతో ధైర్యసాహసాలతో పరాక్రమాన్ని ప్రదర్శించాయి. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను వేగంగా తీర్చిదిద్దడం, శక్తిమంతమైన.. స్వయం సమృద్ధ దేశంగా తయారు చేయడం మన లక్ష్యం'' అని మోదీ చెప్పారు.

**ఆత్మవిశ్వాసాన్ని పెంచిన ఆపరేషన్ సిందూర్**

'ఆపరేషన్ సిందూర్' వల్ల భారతీయుల్లో ఆత్మవిశ్వాసం ఇనుమడించిందని పేర్కొంటూ ఈ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఉగ్రవాదులకు బుద్ధిచెప్పడంలో ప్రధాని మోదీ సాహసోపేత నాయకత్వాన్ని కనపరిచారని కొనియాడింది. రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ ఈ మేరకు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందింది. సైనిక దళాలకు మోదీ అన్నివేళలా మద్దతుగా నిలుస్తున్నారని పేర్కొంది. ఉగ్రవాదులకు, వారి ప్రాయోజకులకు భారత సైన్యం దీటైన సమాధానం ఇచ్చిందని కొనియాడింది. సమావేశంలో ప్రధానితో పాటు కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జె.పి.నడ్డా తదితరులు పాల్గొన్నారు. కుప్పంలో నూతన గృహప్రవేశ కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సమావేశానికి రాలేకపోయారు. ఆయన మినహా 20 మంది సీఎంలు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో సహా 18 మంది డిప్యూటీ సీఎంలు హాజరయ్యారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి సమావేశం నివాళులర్పించింది. దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ మరో తీర్మానాన్ని ఈ సమావేశం ఆమోదించింది.

## ఉక్రెయిన్‌పై అతి పెద్ద గగనతల దాడి

కీవ్: కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా 367 డ్రోన్లు, క్షిపణులు ప్రయోగించింది. మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో ఇదే అతిపెద్ద వైమానిక దాడి అని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా 69 క్షిపణులు, 298 డ్రోన్లను ప్రయోగించినట్లు వెల్లడించారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ బాంబు మోతలతో దద్దరిల్లింది. రష్యా దాడిలో ఉక్రెయిన్‌లో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. 60 మందికిపైగా గాయపడ్డారు. 80 నివాస భవనాలు సైతం ధ్వంసమయ్యాయి. దాదాపు 27 చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించాయి. ఇరాన్ రూపొందించిన షాహెద్ డ్రోన్లను ఉక్రెయిన్‌పై రష్యా ప్రయోగించింది. రష్యా దాడులకు భయపడి వందలాది ఉక్రెయిన్ పౌరులు అండర్‌గ్రౌండ్ మెట్రో స్టేషన్లలోకి వెళ్లి తలదాచుకున్నారు.

**అమెరికా మౌనం వీడాలి!**

ఉక్రెయిన్‌లో 30 నగరాలు, గ్రామాలను రష్యా క్షిపణులు తాకినట్లు ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించాలని పశ్చిమ దేశాలను కోరారు. ప్రజలు నివాసం ఉండే భవనాలే లక్ష్యంగా రష్యా దాడి చేసిందని, వాటిని ధ్వంసం చేసిందని ఆరోపించారు. రష్యా యుద్ధాన్ని పొడిగిస్తోందని ప్రతీరోజు ఉక్రెయిన్ ప్రజల ప్రాణాలు తీస్తోందని వాపోయారు. అమెరికా మౌనంగా ఉంటే అది పుతిన్‌ను మరింత ఉత్సాహపర్చినట్లు అవుతుందని అన్నారు. యుద్ధ ఖైదీల అప్పగింతలో భాగంగా ఆదివారం ఉక్రెయిన్, రష్యాలు 303 మందిని మార్పిడి చేసుకున్నాయి.

## నీటిపై తేలుదాం.. గాల్లో విహరిద్దాం!

అమరావతి: విమానాశ్రయంలో రన్‌వేపై దూసుకెళ్లి.. ఆపై ఎక్కడో జలాశయానికి చేరుకొని, అక్కడ నీటిపై తేలియాడుతూ.. మళ్లీ నింగిలోకి ఎగిరి విహరించేలా చేసే సీ ప్లేన్ సేవలు రాష్ట్రంలో త్వరలో అందుబాటులోకి రానున్నాయి. పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ఈ సర్వీసులు నడిపేందుకు మొత్తం 11 ప్రాంతాల (లొకేషన్ల)ను ప్రభుత్వం గుర్తించింది. అందులో 8 చోట్ల నుంచి సర్వీసులు నడిపేందుకు వీలుగా టెక్నో ఫీజిబిలిటీ నివేదిక, డీపీఆర్ తయారీకి టెండర్లు పిలిచింది. తొలి దశలో అమరావతి (ప్రకాశం బ్యారేజి), తిరుపతి (కళ్యాణి డ్యాం), గండికోట నుంచి సర్వీసులు నడిపేందుకు వీలుగా డీపీఆర్ తయారు చేయాలని నిర్ణయించింది. అమరావతి, గండికోట డీపీఆర్ బాధ్యతలు రైట్స్ సంస్థకు, తిరుపతివి ఫీడ్ బ్యాక్ హైవేస్ సంస్థకు అప్పగించింది. ఆయా ప్రాంతాల నుంచి సర్వీసులు నడిపేందుకు ఆసక్తి చూపిన సంస్థలతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. దేశవ్యాప్తంగా 56 మార్గాల్లో సీ ప్లేన్ సేవలు అందించేందుకు సంస్థల ఎంపికకు కేంద్ర పౌర విమానయాన సంస్థ (మోకాఎంఓసీఏ) బిడ్‌లు పిలిచింది. రాష్ట్రంలో 11 లొకేషన్లు ఉన్నా.. ఒకే ప్రాంతానికి రెండు, మూడు దారులు ఉండటంతో 32 మార్గాల (ప్రకాశం బ్యారేజి, గండికోట, తిరుపతి లొకేషన్లు.. తిరుగు ప్రయాణాలతో కలిపి 6 మార్గాల కింద లెక్క)ను గుర్తించింది. వీటికి స్పైస్‌జెట్, ఎయిర్ ఏసియా సంస్థలు సర్వీసులు నడిపేందుకు ఆసక్తి వ్యక్తం చేశాయి. మార్గాల కేటాయింపుపై కేంద్రం కసరత్తు చేస్తోంది. ఉడాన్ పథకం కింద అందించే సదుపాయాలను సీ ప్లేన్‌లు నడిపే సంస్థలకు వర్తింపజేస్తోంది.

**3 మార్గాలే ఎందుకు?**

తొలిదశలో చేపట్టే 3 మార్గాలకు సమీపంలో విమానాశ్రయాలు ఉన్నాయి. సాధారణ విమాన సర్వీసులతో కలిపి.. సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉదాహరణకు గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రకాశం బ్యారేజిలో ఏర్పాటు చేసిన వాటర్ డ్రోమ్‌కు సర్వీసు నడుపుతుంది. అక్కడ కనకదుర్గమ్మ ఆలయ దర్శనం తర్వాత.. శ్రీశైలం వరకు వెళ్లేలా ప్రతిపాదించినట్లు సమాచారం.

**ప్రభుత్వ లక్ష్యం**

- మారుమూల, పర్యాటక ప్రాంతాలకు విమానయాన సేవలు విస్తరించడం.
- రన్‌వే అందుబాటులో లేని ప్రాంతాలకు విమానయాన సౌకర్యం మెరుగుపరచడం.
- విమానాశ్రయాల నిర్మాణం కంటే తక్కువ ఖర్చు, తక్కువ వ్యవధిలో వాటర్ డ్రోమ్‌ల అభివృద్ధికి అవకాశం.
- పర్యాటక రంగం అభివృద్ధి, విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడం.
- ప్రయోగాత్మక పరిశీలన విజయవంతం

గతేడాది నవంబరు 9న పున్నమి ఘాట్ (ప్రకాశం బ్యారేజి) నుంచి శ్రీశైలం వరకు సీ ప్లేన్‌ను ప్రభుత్వం ప్రయోగాత్మకంగా పరిశీలించింది. సుమారు 150 కి.మీ.ల విహారంలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు పలువురు అధికారులూ ప్రయాణించారు. అది విజయవంతం కావడంతో రాష్ట్రం నుంచి ఈ సేవలు ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. భూమి ఉపరితలం నుంచి 1,500 అడుగుల ఎత్తులో సీ ప్లేన్ ప్రయాణిస్తుంది. ప్రకృతి రమణీయతను పరిచయం చేసేలా అందులో ప్రయాణం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

## 'ధరణి' మారినా అదే తీరు!

(మొదటిపేజీ తరువాయి)

అవస్థలు పడుతున్నారు. ధరణి పోర్టల్ ఉన్నప్పుడు ఈ ఇబ్బందులు ఉండగా.. ఇప్పుడు భూ భారతి వచ్చాక కూడా అదే దుస్థితి కొనసాగుతోంది. సాగు భూముల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, గిఫ్ట్ డీడ్, వారసత్వ బదిలీ, జీపీఏ తదితర లావాదేవీలు గత నెల వరకు ధరణి పోర్టల్ వేదికగా జరిగేవి. స్లాట్ నమోదు చేసుకున్నాక భూమి కొనవద్దనుకునో.. ఆ భూమిపై ఏదైనా వివాదం ఉందనో.. అప్పుడు కాక మరో సమయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనో నిర్ణయించుకున్న కొనుగోలుదారు స్లాట్‌ను క్యాన్సిల్ చేసుకునేవారు. కానీ ఆ లావాదేవీ కోసం చెల్లించిన రుసుం వెనక్కు రాలేదు. ఈ మొత్తం రూ.కోట్లలో ఉంది. వేల మంది రైతులు తిరుగు చెల్లింపుల కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ఆర్వోఆర్ 2020 రద్దయింది. దాంతోపాటు ధరణి పోర్టల్ కూడా రద్దయింది. ఆ స్థానంలో ఆర్వోఆర్ 2025 (భూ భారతి చట్టం) అమల్లోకి వచ్చింది. ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ తెచ్చారు. అయినప్పటికీ రద్దు చేసుకున్న లావాదేవీలకు సంబంధించి సొమ్ము మాత్రం పాత పద్ధతిలోనే నిలిచిపోతోంది. తిరుగు చెల్లింపులు రావడం లేదు. భూ యజమానులు... తహసీల్దార్లు, కలెక్టర్ల చుట్టూ తిరుగుతున్నారు.

**మొదట్లో ప్రయత్నాలు జరిగినా...**

2020 నవంబరుకు పూర్వం స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ (కార్డ్ సాఫ్ట్‌వేర్) ద్వారానే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు జరిగేవి. ఆ సమయంలో లావాదేవీలు రద్దు చేసుకుంటే చెల్లించిన సొమ్మును ఖజానా విభాగం ద్వారా తిరిగి చెల్లించేవారు. ఆ తర్వాత వాటిని ధరణికి... తాజాగా భూ భారతి పోర్టల్‌కు బదలాయించినప్పటి నుంచే రద్దైన లావాదేవీలకు సంబంధించిన సొమ్ము చెల్లించకపోవడమనే సమస్య కొనసాగుతూ వస్తోంది. కొన్ని జిల్లాల్లో మాత్రం కొంత మొత్తాన్ని జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ఖాతాల ద్వారా తిరిగి చెల్లించారు. హైదరాబాద్, రంగారెడ్డితోపాటు పలు జిల్లాల్లో కొద్ది కాలం పాటు ఇది జరిగింది. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చాక తిరుగు చెల్లింపులు చేసేందుకు మొదట్లో ప్రయత్నాలు జరిగినా దీనిపై దృష్టిసారించే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం జరిగిందన్న వాదనలు ఉన్నాయి. ఇప్పటికైనా తిరుగు చెల్లింపులను చేయాలని బాధితులు కోరుతున్నారు.

## చేపలు పడుతుంటే.. పోటీలకు పిలుపొచ్చింది

*** మిస్ ఇంగ్లాండ్ ఫస్ట్ రన్నరప్ చార్లెట్ గ్రాంట్**




హైదరాబాద్: తెలంగాణ ఆతిథ్యం తనకు ఎంతగానో నచ్చిందని మిస్ ఇంగ్లాండ్ (ఫస్ట్ రన్నరప్) చార్లెట్ గ్రాంట్ తెలిపారు. పలు వ్యక్తిగత కారణాలతో ప్రపంచ సుందరి పోటీల నుంచి మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ వైదొలిగిన తర్వాత ఆమె స్థానంలో చార్లెట్ గ్రాంట్ వచ్చారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో 'ఈనాడు'తో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. ''హైదరాబాద్ ప్రజల ఆప్యాయత నచ్చింది. వారు స్వాగతించిన తీరు బాగుంది. నేను సందర్శించని ప్రదేశాలను రానున్న రోజుల్లో చూడటానికి ప్రయత్నిస్తా. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేడుకలు, సంబరాలు చూస్తుంటే ముచ్చటేస్తోంది'' అని తెలిపారు. ''నాకు లభించిన ఈ అవకాశం.. అరుదైనది, ప్రతిష్ఠాత్మకమైనది. అలవాటులో భాగంగా పెరట్లో చేపలు పడుతుండగా ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనాలనే సమాచారం వచ్చింది. ఎంతో సంతోషపడ్డాను. ఫ్యాషన్ షోలో తెలంగాణ సంప్రదాయ వస్త్రాలతో పాల్గొనడం కొత్తగా అనిపించింది. క్యాన్సర్‌తో బాధపడుతున్న వారి సహాయార్థం.. 'బ్యూటీ విత్ ఎ పర్పస్'లో భాగంగా పెద్దఎత్తున విరాళాలు సేకరించాను. ఇప్పటికే పలు పోటీలు పూర్తయ్యాయి. రానున్న పోటీల్లో వందశాతం కృషి చేస్తా. ఈ పోటీల్లోని ప్రతి సందర్భం జీవితాంతం గుర్తుండిపోయేలా పదిలం చేసుకుంటా'' అని చార్లెట్ గ్రాంట్ తెలిపారు.

## పులే సినిమాను అనువదిస్తే పన్ను మినహాయింపు

*** మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ**



బంజారాహిల్స్ : సామాజిక సంస్కరణలు, సమానత్వం, విద్యావ్యాప్తి, మహిళా సాధికారతకు కృషిచేసిన మహోన్నత ఆదర్శమూర్తి మహాత్మా జ్యోతిరావు పులే అని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. ఆదివారం హైదరాబాద్.. బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో మహాత్మా జ్యోతిరావు పులే హిందీ సినిమాను బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీసంఘాల నేతలతో కలిసి వీక్షించారు. అనంతరం పొన్నం విలేకరులతో మాట్లాడారు. 'సామాజిక సంస్కరణలు, సమానత్వం, మహిళా సాధికారత, విద్యావ్యాప్తి కోసం పులే దంపతులు అమూల్య సేవలందించారు. ఈ సినిమా తెలుగులోకి అనువాదమయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఈ చిత్రానికి పన్ను మినహాయింపు ఇచ్చేలా కృషి చేస్తా. విద్యార్థులే భవిష్యత్తు పునాదులు.. వారు మెరుగైన జీవనం సాగించేందుకు వారికి చక్కటి విద్యనందించేలా తల్లిదండ్రులు శక్తిమేరకు ప్రయత్నించాలి. మహిళలు స్వేచ్ఛగా అన్నిరంగాల్లో ముందుకెళ్లేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది. తెలంగాణలో చేపట్టిన కులగణనకు స్ఫూర్తి పులే' అని పేర్కొన్నారు. పులే దంపతులకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, సామాజికవేత్త కంచ ఐలయ్యలు కోరారు. సినిమాను వీక్షించిన వారిలో ఎంపీలు సురేష్ షెట్కార్, అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, శ్రీహరి ముదిరాజ్, వీర్లపల్లి శంకర్, ప్రకాశ్‌గౌడ్, బీసీ సంఘాల నేతలు వకుళాభరణం కృష్ణమోహన్, జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

## తుది దశకు వచ్చిన ఇందిరమ్మ ఇళ్లపై దృష్టి

*** 2న ఎక్కువ గృహాలు అందించేందుకు కసరత్తు**

హైదరాబాద్: రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న సాధ్యమైనన్ని ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. వారం రోజులే ఉండటంతో శ్లాబ్, గోడలు పూర్తి చేసుకుని తుదిదశలో ఉన్న గృహాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. మొదటి విడతలో మండలానికి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి మొత్తం 47,377 మందికి ఇళ్ల నిర్మాణం కోసం అనుమతి పత్రాలు అందించారు. ఇందులో 23,847 మంది పనులను ప్రారంభించారు. వీటిలో తుదిదశకు వచ్చిన ఇళ్లను జూన్ 2 నాటికి పూర్తయ్యేలా చూడాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. అప్పటికి వెయ్యి ఇళ్లనైనా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని భావించింది. క్షేత్రస్థాయిలో నిర్మాణ ఖర్చు ఎక్కువగా అవుతుండడం, ప్లంబింగ్, వైరింగ్ వంటి పనులకు సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# దివ్యాంగులకు శ్రీవారి దర్శన భాగ్యం

హైదరాబాద్, మే 25 : దివ్యాంగులకు స్వచ్ఛందంగా తిరుమల శ్రీవారిని దర్శించుకునే భాగ్యం కల్పిస్తున్నారు శ్రీ అష్టోత్తర శత (108) చుక్కల చారిటబుల్ ట్రస్ట్. మల్కాజిగిరి గౌతమ్ నగర్ డివిజన్లో నివాసముంటున్న ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ చుక్కల వేణు కుమార్ ప్రముఖ వ్యాపారవేత్త. గత కొన్ని సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తుంటారు. అందులో భాగంగా వచ్చే సెప్టెంబర్ 9 వ తారీకు దివ్యాంజన్ దివ్య దర్శనం పేరుతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 11 నియోజకవర్గాల నుంచి సుమారు 621 మంది. మహారాష్ట్ర నుంచి 451 మంది దివ్యాంగుల భక్తులను తిరుమల స్వామివారి దర్శించుకునే భాగ్యం కల్పిస్తున్నారు. వెళ్లాలని ఉన్న పేదరికంతో వెళ్లలేని వారిని గుర్తించి వారికి రానుపోను చార్జీలు, వసతి, భోజనం అన్ని ఏర్పాట్లు కల్పించి దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరుని వారి నివాసంలో కలిసి ట్రస్ట్ గురించి ఆయన వివరించారు. దివ్యాంగులను తిరుమలకు తీసుకెళ్లి శ్రీవారి దర్శనం చేయించడం గొప్ప ఆలోచనని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.



# చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ లో చేరిక

తోగుట మే 25 (సమయం న్యూస్): తొగుట మండలం గుడికందుల గ్రామం బీజేపీ కి చెందిన 112 బూత్ అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ CH శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి మాజీ M P P గాంధారి నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, గుడికందుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు బర్రెంకల స్వామి ఓలపుకరుణాకర్ చిక్కుడు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు




# దిలాల్ పూర్ లో రైతులకు ‘ అంకుర్ ‘ అవగాహన సదస్సు

గజ్వేల్, మే 25: అంకుర్ సీడ్స్ సృష్టించిన శుభం పత్తి రకం అన్ని రకాల నీళ్లల్లో అద్భుతమైన దిగుబడులు ఇస్తుందని అంకూర్ సీడ్స్ రీజనల్ మేనేజర్ బివిఎస్ఎన్ హరివర్మ అన్నారు. అంకుర్ సీడ్స్ ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దిలాల్పూర్ గ్రామంలో గజ్వేల్ డివిజన్ పరిధిలోని పలు మండలాల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అంకూర్ సీడ్స్ రీజనల్ మేనేజర్ బివిఎస్ఎన్ హరివర్మ మాట్లాడుతూ అంకూర్ సీడ్స్ వారి శుభం అనే పత్తి రకం అన్ని నేలలకు కు అనుకూలమైనదని, అన్ని పత్తి రకాల కన్నా తొందరగా దిగుబడి వచ్చి రెండో పంట కూడా వేసుకోవచ్చన్నారు. పత్తి కాయ పెద్ద సైజులో ఉండడంతో పాటు చీడపీడలను పట్టుకున్న సామర్థ్యం అధికంగా కలిగిందన్నారు. రైతులందరూ అంకుర్ శుభం పత్తి రకం నాటుకొని అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ రోళ్ల శ్రీకాంత్, డిస్ట్రిబ్యూటర్ గోలి సంతోష్ కుమార్, అంకూరు సీడ్స్ గజ్వేల్ ప్రతినిధి అరవింద్, వివిధ జిల్లాల ప్రతినిధులు,

# రైతులను మోసం చేస్తే ఉద్యమాలే

* మార్కెట్ వేల్యూ ప్రకారం మద్దతు ధర అందించాలి
* బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి డిమాండ్

గుమ్మడిదల,మే25, సమయం న్యూస్: సర్వే నంబర్ 109 లో భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ వాల్యూ ప్రకారం సరైన మద్దతు ధర అందించాలని , అలా కాకుండా రైతులను మోసం చేస్తే ఉద్యమాలు తప్పవని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఐటీ పార్క్ కోసం ప్రభుత్వం సర్వే నంబర్ 109 లోని 150 ఎకరాలు భూమిని రైతుల నుండి ప్రభుత్వం స్వీకరిస్తుంది.



కానీ రైతులకు కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు . ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం రైతులకు గుర్తించి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల మౌలిక వసతుల ఏర్పాటు కోసం ఈ భూమిలో 50 ఎకరాలు ప్రత్యేకంగా కేటాయించాలని వారు కోరారు. రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని, అవసరమైతే రైతుల కోసం పార్టీలకు అతీతంగా రైతులతో కలిసి ఎంత పెద్ద ఉద్యమమైన చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు కుమార్ గౌడ్, గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షుడు సదానంద రెడ్డి, బాలకృష్ణారెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి ,బండాల భాస్కర్, సూర్యనారాయణ, చంద్రారెడ్డి ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

* ఉపాధ్యాయురాలు శ్రీదేవి కి ఘన సన్మానం

బోధన్ పట్టణం, మే 25, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం 19921995 సంవత్సరాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు, ప్రస్తుత డిగ్రీ లెక్చరర్ శ్రీదేవి కి ఘన సన్మానం జరిగింది. శ్రీదేవి ఇదే పాఠశాలలో తన ఉపాధ్యాయ జీవితాన్ని ప్రారంభించి, విద్యారంగంలో ఎంతో సేవ చేసిన తరువాత పదవీ విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఆమె శిష్యులు అయిన ఉద్యోగులు, ఆమెను హృదయపూర్వకంగా సన్మానించారు మరియు కృతజ్ఞతలు తెలుపుతూ వీడ్కోలు పలికారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పాత జ్ఞాపకాలను తలపెట్టి, గురు శిష్యుల అనుబంధాన్ని మరింత బలపరిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలో పనిచేసిన ప్రముఖ ఉపాధ్యాయులు కిషోర్, శర్మ, మంథజొద్దీన్, అరిఫోద్దీన్, ముఖీమ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ రంగాలలో స్థిరపడి ఉన్న




పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# గ్రామ పాలన అధికారి పరీక్ష ప్రశాంతం

* జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మే 25(సమయం న్యూస్) : ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ తార డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) మాధురి తో కలిసి పరిశీలించారు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ తార డిగ్రీ, కళాశాలలో గ్రామ పాలన అధికారి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష ప్రశాంతం గా ముగిందన్నారు. మొత్తం అభ్యర్థులు 265 గాను 250 మంది పరీక్షకు హాజరు కాగా 15 మంది అభ్యర్థులు గైర్ హాజరైనట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అన్ని విధాలుగా తరగతి





గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రత ఏర్పాటు చేశారని చెప్పారు. మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా గ్రామ పరిపాలన అధికారి పరీక్ష పగడ్బందీగా నిర్వహించినట్టు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంగటన జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా మహిళలు స్కై వారియర్స్

* మహిళా సాధికారతకు నాంది
* సంగారెడ్డి జిల్లా మహిళల పై ప్రశంసలు
* డ్రోన్ దీదీ, కిసాన్ డ్రోన్ పై -- గౌ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

సంగారెడ్డి మే 25( సమయం న్యూస్): ఈ రోజు ఆదివారం నిర్వహించిన 122వ ఎపిసోడ్, మన్ కి బాత్ కార్యక్రమంలో భాగంగా డ్రోన్ దిధీ కిసాన్ డ్రోన్ పై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా గ్రామీణ మహిళలు డ్రోన్ ద్వారా వ్యవసాయ పనులు చేపట్టి నూతన విప్లవానికి నాంది పాలికినారాని అన్నారు. మహిళా సాధికారత నాంది అన్నారు. సంగారెడ్డి జిల్లా మహిళల పై ప్రశంసలు కురిపించారు. గ్రామీణ మహిళలు డ్రోన్ దీదీలుగా మారి వ్యవసాయంలో నూతన విప్లవాన్ని తీసుకువస్తున్నారని, తెలంగాణాలోని సంగారెడ్డి మహిళలు అందుకు నిదర్శనమని నరేంద్రమోదీ అన్నారు. సంకల్పానికి సాంకేతిక పరిజ్ఞానం తోడైతే ఏదైనా సాధించవచ్చని నిరూపించారని అన్నారు. ఆ మహిళలు డ్రోన్ ల సహాయంతో 50 ఎకరాల విస్తీర్ణంలో మందుల పిచికారీ పనిని నిర్వహించరని, మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగానే కాక స్కై వారియర్స్ గా గుర్తింపు పొందారని అభినందించారు.



భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోడీ ప్రశంసలతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అధికారులు, జిల్లా ప్రజల హర్షం వ్యక్తం చేశారు.

# నేడు సోమవారం లైసెన్స్ డ్ సర్వేయర్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ

మహబూబ్ నగర్ మే25(సమయం న్యూస్) : భూ భారతి చట్టం అమలులో భాగంగా నియమించనున్న లైసెన్స్ డ్ సర్వేయర్ లకు నేడు సోమవారం (తేదీ 26.5.2025) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జడ్.పి.సమావేశ మందిరం లో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రారంభిస్తారని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్ రావు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఇప్పటికే లైసెన్స్ డ్ సర్వేయర్ లు ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలని ఆయన ఈ ప్రకటన లో పేర్కొన్నారు

# విత్తనాలు అందుబాటులో ఉంచాలి

శివ్వంపేట మే 25 (సిరి న్యూస్) : జిల్లాలో అన్ని మండలాల్లో ఈ నెల చివరి నాటికి పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మైసయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం శివ్వంపేట లో ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని రకాల విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం



# జిల్లాలో 21 వేల 253 మంది రైతుల ఖాతాలలో 186 కోట్ల రూపాయల జమ

* **జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

సమయం మే 25(సమయం న్యూస్) : జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 21 వేల 253 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 53 వేల 275 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 186 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 119 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.



## బొల్లారంలో ఘనంగా తిరంగా యాత్ర

జిన్నారం , మే 25, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం ఘనంగా తిరంగా యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ లో భారత త్రివిధ దళాల విజయానికి నాందిగా, బొల్లారంలోని హనుమాన్ మందిరం నుండి ప్రధాన వీధుల గుండా కొత్త బస్టాండ్ వరకు పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజలు జాతీయ జెండాలను చేతభూని, దేశభక్తి నినాదాలు చేస్తూ తిరంగయాత్ర కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ దేశం కోసం అహర్నిశలు పాటుపడుతున్న మన వీర సైనికులకు అభినందనలు తెలియజేశారు. భారత త్రివిధ దళాలు సాధించిన విజయం యావత్ భారతదేశానికి ఒక వరమని వారు కీర్తించారు. త్రివిధ దళాల సైనికులకు ఈ దేశం జేజేలు పలుకుతుందని వారు తెలిపారు. దేశ ప్రజలు కులాలకు ,మతాలకు అతీతంగా వీర సైనికులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. భారత సైనికుల త్యాగాలను, ధైర్యాన్ని స్మరించుకుంటూ, వారి విజయానికి సంతోషం వ్యక్తం చేశారు. భారత దేశం ఎవరిపై ఆధారకుండా స్వతంత్ర శక్తిగా ఎదిగి తన సత్తా చాటిందని వారు పేర్కొన్నారు. మన దేశంలో అక్రమంగా నివసిస్తున్న పరాయి దేశస్తులను గుర్తించి వారిని పంపించాలని వారన్నారు. దేశ రక్షణకు మనమంతా సంఘటితమై, సైనికులకు సహాయ సహకారాలు అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ రవీందర్ రెడ్డి ,నాయకులు వి చంద్రారెడ్డి, బి హనుమంత్ రెడ్డి, కే రాజిరెడ్డి, కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ,జైపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి , రవీందర్ రెడ్డి, పి లక్ష్మారెడ్డి, వరప్రసాద్ రెడ్డి , పి లక్ష్మణ్ రెడ్డి పి సీతారాం రెడ్డి, కే హరికృష్ణ, బి గోపాలమ్మ ,టీ మేఘనా రెడ్డి డి స్రవంతి రెడ్డి వెంకటయ్య చంద్రయ్య, బొల్లారం గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ పై అవగాహన

నిజామాబాద్ మే,25( సమయం న్యూస్) : ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ లోని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో వైద్యధికారిని దీప ఆధ్వర్యంలో 4 వ రోజు కార్యక్రమం లో భాగంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పర్యావరణము పై వాటి దుష్ప్రభావం మీద ప్రయాణికుల కు అవగాహన కల్పించారు, ప్లాస్టిక్ సీసా లలో నీరు వినియోగించటం తద్వారా వచ్చు ఆరోగ్య సమస్యలపై రైల్వే వైద్యది కారిని దీప ప్రయాణికులకు అవగాహనా కల్పించారు. ప్రయాణికులు తమ వెంట ప్లాస్టిక్ రహిత మంచినీటి సీసాలు తీసుకుపోవాలి అని సూచించారు, హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రేమ సాగర్ మాట్లాడుతూ ప్రయాణికులు ప్లాట్ఫారం పై వున్న చెత్త కుండీలను వ్యర్థ పదార్థములు వేయుటకు ఉపయోగించాలని సూచించారు. అనంతరం అవగాహనా నిమిత్తమ్ ప్రయాణికులకు స్టీల్ వాటర్ బాటిల్స్ ను ఉచితం గా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి దీప, స్టేషన్ మేనేజర్ సదా శివుడు, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ చంద్ర శేఖర్ ,రైల్వే రక్షక దళ సిబంది తదితరులు పాల్గొన్నారు.



## వికారాబాద్ జిల్లా బషీరాబాద్ లో భారీ వర్షం.. ఆందోళనలో అన్నదాతలు

సమయం న్యూస్, మే 25, బషీరాబాద్: బషీరాబాద్ మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురువడంతో కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు వర్షపు నీటిలో తేలి ఆడాయి. అధికారుల నిర్లక్ష్యంతో రైతుల ధాన్యం వర్షపు నీటిలో తడిసి ముద్దయ్యాయి. తూకం వేసిన ధాన్యం తరలించక పోవడంతో వర్షానికి తడిసి పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పండించడం కంటే అమ్మడమే పెద్ద కష్టమయిందని రైతులు వాపోయారు. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న కనుకరించే వారే లేరని, తమకు కన్నీళ్లే మిగులుతున్నాయన్నారు. తూకం వేసిన వడ్లు తడిసిపోతే ఆర పెట్టేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని రైతులు వాపోయారు. పై అధికారులు ఎవ్వరూ కొనుగోలు కేంద్రానికి రారని నిర్వాహకులు రైతులతో పేర్కొనడం గమనార్హం.

## సరస్వతి పుష్కరం లో పుష్కర స్నానం చేసిన రాష్ట్ర గవర్నర్ దంపతులు

కాళేశ్వరం మే,25( సమయం న్యూస్) : ఆదివారం సరస్వతి ఘాట్ లో పుష్కర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు. ఆలయ దర్శనం, ప్రత్యేక పూజలు త్రివేణి సంగమంలో ఆదివారం పుష్కర స్నానాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు సరస్వతి ఘాట్ లో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సరస్వతి ఏక శిలా విగ్రహాన్ని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుండి ఉదయం 11.02 గంటలకు హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. పుష్కర స్నానానంతరం గవర్నర్ దంపతులు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం తెలిపారు. గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రం, లడ్డు ప్రసాదం, చక్కెర పొంగలి మరియు అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పుష్కర ఏర్పాట్లను గవర్నర్ పరిశీలించి అధికారులను అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ గత 11 రోజుల నుండి పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు పుష్కర స్నానాలు ఆచరించాలని ఈ సందర్భంగా గవర్నర్ సూచించారు.









## ప్రశాంతంగా యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష

హనుమకొండ మే,25( సమయం న్యూస్) : హనుమకొండ: హనుమకొండ జిల్లా లోని వివిధ పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 4141మంది అభ్యర్థులు పది పరీక్షా కేంద్రాలను కేటాయించగా ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకూ జరిగిన మొదటి సెషన్ పరీక్షకు 2435 మంది అభ్యర్థుల హాజరై పరీక్ష రాశారు. 1706మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2:30 నుండి 4:30 గంటల వరకు జరిగిన రెండో సెషన్ పరీక్షకు 2422 మంది పరీక్ష రాశారు. 1719మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. వడ్డేపల్లి లోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలోని ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యల గురించి ఆయా పరీక్షా కేంద్రాలకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



కుటుంబ సభ్యులతో ఆదివారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

## మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి

మెదక్ మే25( సమయం న్యూస్) : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని *జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా మనోరాబాద్ మండలం, ప్రభుత్వ ఆసుపత్రిని *జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ ఒక్కో విభాగం పనితీరును పరిశీలించి, వైద్యులకు తగిన సూచనలు చేశారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని, వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అయన వెంట ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.





# దోమల బెడద నివారణకు ముందస్తు ముమ్మరంగా పా గింగ్ చర్యలు

హైదరాబాద్ మే 25( సమయం న్యూస్) : నగరంలో దోమల బెడద నివారణకు ఫాగింగ్ చర్యలు ముమ్మరం చేశారు. వర్షాకాలం ముందే దోమల బెడద నివారణ చేసి రానున్న వర్షాకాలంలో దోమల నివారణను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దోహద పడుతుందనే ఉద్దేశ్యం తో పైలెట్ కొన్ని సర్కిల్ డివిజన్ లో ఫాగింగ్ చర్యలను పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ నేపథ్యంలో గోషామహల్ సర్కిల్ లో దత్తాత్రేయ నగర, ముసారం బాగ్ డివిజన్ లో అరోరా కాలేజ్ వెనుక భాగంలో ఫోగింగచేపట్టారు. అంబర్ పేట్ డివిజన్ లో పటేల్ నగర్ న్యూ పటేల్ నగర్ చెన్నారెడ్డి నగర్, కాకతీయ లైన్, బాబు నగర్ పాలిటెక్నిక్ రోడ్డు, ఆకాష్ నగర్ కుమార్ నగర్ ఓవైసీ నగర్ ప్రాంతాల్లో ఫోగింగ్ చర్యలు ఎంటొమలీజీ అధికారులు సిబ్బంది పాల్గొని ముమ్మరంగా ఫోగింగ్ చర్యలు ముమ్మరంగా చేపట్టారు కొన్ని ప్రాంతాలలో వి ఎం ఎఫ్ యంత్రాల ద్వారా మరికొన్ని ప్రాంతాల్లో పీ ఎం







ఎఫ్ యంత్రాల ద్వారా ఫోగింగ్ చర్యలు పెద్ద ఎత్తున చేపట్టారు అదే విధంగ సరూర్ నగర్ సర్కిల్ గడ్డి అన్నారం డివిజన్ క్యాప్రా సర్కిల్ లో వెంకటేశ్వర నగర్, మంగాపురం కాలనీ, కృష్ణ నగర్ కాలనీలో మీర్పేట్ హెచ్ బి కార్పొరేటర్ జెర్రీ పోతుల ప్రభుదాస్ ఫాగింగ్ పక్రియలో పాల్గొన్నారు ముషీరాబాద్ సర్కిల్ దోమల గూడ, ఉప్పల్ సర్కిల్ స్వరూప్ రెడ్డి నగర్ ఏరియా జీడిమెట్ల డివిజన్ వెన్నెల గడ్డ ఏరియా, నాగోల్ డివిజన్ శ్రీమతి అరుణ కార్పొరేటర్ పాల్గొన్నారు పటాన్ చెరువు రాఘవేంద్ర కాలనీ లో మెట్టు కుమార్ యాదవ్ పాల్గొని ఫాగింగ్ ను పర్యవేక్షించారు. మిగతా ఆయా డివిజన్ సంబంధిత కార్పొరేటర్ సహకారం తో ఫోగింగ్ ను సమర్థవంతంగా చేపట్టారు. ప్రజలు పాటించాల్సిన అంశాలు ప్రజలు కూడా దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని జి హెచ్ ఎంసి కోరింది ముఖ్యంగా ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం నీరు నిలవ లేకుండా చూసుకోవడం

- **ఇంట్లోకి దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం.**

**ఆర్ డబ్ల్యూ ఎస్ పాత్ర**

రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా తమ కాలనీ లో నీరు నిలువ లేకుండ చూసుకోవడం దోమల నివారణకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు.. నగరంలో దోమల బెడద నివారణకు చేపట్టుతున్న కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు ,ప్రజలందరు సహకరించాలన్నారు. ముప్పై సర్కిల్ ఒక డివిజన్ తీసుకొని పైలెట్ గా ఫాగింగ్ చర్యలు ముమ్మరంగా చేపట్టారు.





# అఖండ లలితా సహస్ర పారాయణం

జిన్నారం, మే 25, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం జంగంపేట గ్రామ పరిధిలోని ప్రసిద్ధ శ్రీ జగ్గంపేట రేణుక ఎల్లమ్మ ఆలయంలో అఖండ లలిత సహస్రనామ పారాయణం ఆదివారం కన్నుల పండుగగా సాగింది. ఆలయంలో ఉదయం నాలుగు గంటల నుండి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన 160 మంది మహిళలు 11 సార్లు అఖండ లలిత సహస్రనామ పారాయణాన్ని నిర్వహించారు. ఈ పారాయణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళా భక్తులు అందరూ దీక్ష వస్త్రాలు ధరించి, పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమంలో సువాసినీ పూజ ప్రత్యేకతను సంతరించుకుంది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయపురోహితులు శ్రీనివాస భార్గవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం చేసిన మహిళా భక్తులందరికీ అమ్మవారి అనుగ్రహం కలగాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి కార్యక్రమానికి వచ్చిన మహిళా భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# సరస్వతి పుష్కరాలకు 11వ రోజు పోటెత్తిన భక్త జనం



కాళేశ్వరం మే25(సమయం న్యూస్) : తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, చత్తిస్ ఘడ్ తదితర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో సరస్వతీ పుష్కరాలకు తరలివస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దక్షిణ కాశీ అయిన కాళేశ్వరం త్రివేణి సంగమంలో నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలు మే 15 నుండి 26 వరకు (12) రోజులు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. పుష్కరాలకు చివరి రెండు మిగిలి ఉండగా భక్తులు ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర తదితర రవాణా సౌకర్యాల ద్వారా కాళేశ్వరం చేరుకుని త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు చేసి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుంటున్నారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడం ద్వారా భక్తులకు సేవలు అందిస్తుంది. ఇప్పటికే భక్తులు అధిక సంఖ్యలో హాజరై పుష్కరాల్లో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించు కుంటున్నారు. నేడు, రేపు భక్తులు రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పుష్కరాల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి విధులు నిర్వహిస్తూ భక్తులకు సేవలు అందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే ఎప్పటికప్పుడు రవాణా, సౌకర్యాలు పర్యవేక్షణ చేస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.





# పాలీసెట్‌లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన ప్రజ్ఞ శ్రీ పాఠశాల విద్యార్థి చరణ్ తేజా

సాలురా, బోధన్ నియోజకవర్గం, మే 25, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లాలోని బోధన్ నియోజకవర్గం, సాలురా మండలానికి చెందిన ప్రజ్ఞ శ్రీ పాఠశాల విద్యార్థి డి. చరణ్ తేజా పాలీసెట్ (POLYCET) 2025 పరీక్షలో విశిష్ట ప్రతిభను కనబరిచాడు. మొత్తం 120 మార్కులకు గాను 110 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 249వ ర్యాంక్ ను అందుకున్నాడు. ఈ సందర్భంగా ప్రజ్ఞ శ్రీ పాఠశాల కరస్పాండెంట్ లతా రాజు తమ విద్యార్థి చరణ్ తేజా ను శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ, “మా విద్యార్థి రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించడం మా పాఠశాల గౌరవాన్ని పెంచింది. ఇది విద్యార్థి కష్టానికి, మా బోధన విధానానికి నిదర్శనం” అని అన్నారు. ప్రజ్ఞ శ్రీ పాఠశాలలో ఉన్నత విద్యను మాత్రమే కాక, పోటీ పరీక్షలకు కూడా విద్యార్థులను సిద్ధం చేయడంలో ముందున్నదని, చరణ్ విజయంతో ఇది మరోసారి రుజువైంది. చరణ్ తేజా భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందనలు తెలిపారు. విజేత చరణ్ తేజా మాట్లాడుతూ, “నా విజయం వెనుక మా పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, అలాగే నా తల్లిదండ్రుల ప్రోత్సాహమే ప్రధాన కారణం” వారు చూపిన, బోధించిన మార్గంలో నడిచి ఉన్నతంగా నిలుస్తానని చెప్పాడు.

# ప్రసాద్ ల్యాబ్ లో పూలే చిత్రాన్ని వీక్షించిన మంత్రి

- **రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్ మే25( సమయం న్యూస్) : సామాజిక సంస్కరణలు, సమానత్వం, విద్య వ్యాప్తికి ఎనలేని కృషి చేసిన మహోన్నతమైన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో మహాత్మా జ్యోతిరావు పూలే సినిమా ను బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, బీసీ సంఘాల నేతలతో కలిసి మంత్రి సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక మార్పు, సంస్కరణలు, సమానత్వం కోసం మహిళా సాధికారత పై జ్యోతిరావు పూలే,సావిత్రి భాయ్ పూలే ల అమూల్యమైన సేవలను మంత్రి ఈ సందర్భంగా కొనియాడారు. కంచె ఐలయ్య సూచనల మేరకు ప్రభుత్వం పూలే సినిమాను తెలుగులో డబ్బింగ్ చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే తరానికి విద్యను అందించడానికి ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలకు వారి శక్తిమేరకు చదివించాలని విద్యార్థులే రేపటిదేశ భవిష్యత్తుకు పునాదులని, సమాజంలో అందరూ విద్యకు దగ్గర అవుతారని అన్నారు. మహిళలను స్వేచ్ఛగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని మంత్రి ఈ సందర్భంగా వివరించారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా వెనుకబడిన బలహీన వర్గాలకు సంబంధించి కాకాసాహెబు కాలేల్కర్ ఒక ప్రతిపాదనను సిద్ధం చేశాని అలాగే బీసీ మండల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో వీరు బీసీ ల వికాసం కోసం పని చేశారని, వీరికి స్ఫూర్తి జ్యోతిరావు పూలేనని పేర్కొన్నారు. అదేవిదంగా వీరందరి కృషిని కొనసాగిస్తూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం దేశంలో మొదటిసారి కుల గణన చేపట్టడం జరిగిందని ఇదంతా మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా వివరించారు. పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎస్సీ ఎస్టీ లకు కూడా కల్పించాలన్నప్పుడు ఆ అంశం పెండింగ్ లో పడిందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,సినిమా ప్రముఖులను కలిసి ఈ సినిమా డబ్బింగ్ తీసి టాక్స్ మినహాయింపు చేసేలా చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా కుల గణన చేసుకున్నామని అలాగే బీసీ లకు చట్టంలో రిజర్వేషన్లు పెంచుకున్నామని తెలిపారు. సినిమా లో చూపించిన సారాంశాన్ని ప్రతి బలహీన వర్గాల బిడ్డ సమాజంలో ఎవరు విద్యకు దూరంగా ఉండకుండా చూడాలని సూచించారు. మహిళా అభ్యున్నతి మహిళా సాధికారత ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. సినిమా వీక్షించిన వారిలో ప్రభుత్వ సహలదారు కేశవరావు, సామాజిక వేత్త కంచ ఐలయ్య, ఎంపీలు సురేష్ షెట్కర్, అనిల్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,బీసీ ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,ముఠా గోపాల్,శ్రీహరి ముదిరాజ్ , శంకరయ్య, ప్రకాష్ గౌడ్ , కార్పొరేషన్ చైర్లన్ లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు ,మార్కెట్ కమిటీ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు

# కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు.. ఢిల్లీలోనే రేవంత్‌రెడ్డి

తెలంగాణ కేబినెట్ విస్తరణకు సమయం ఆసన్నమైంది. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే దానిపై తుది నిర్ణయం తీసుకొనేందుకు అందుబాటులో ఉండాలంటూ అధిష్ఠానం పెద్దల నుంచి రేవంత్‌రెడ్డికి సమాచారం అందింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ హైదరాబాద్ తిరిగి చేరుకోవాల్సి ఉండగా, అధిష్ఠానం సూచన మేరకు హస్తినలోనే ఉండిపోయారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో రేవంత్‌రెడ్డి నేడు భేటీ కానున్నారు. గత రాత్రి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గంపై కసరత్తు చేసినట్టు తెలిసింది. సామాజికవర్గం, జిల్లాల వారీగా పేర్లను ఎంపిక చేసినట్టు తెలిసింది. అలాగే, ఎమ్మెల్యేల నుంచి తనకు వచ్చిన వినతులను వేణుగోపాల్ ముందు రేవంత్ పెట్టినట్టు సమాచారం. వీటన్నింటిపై చర్చించి ప్రాథమికంగా మరోసారి పేర్లను ఖరారు చేశారని, అయితే, వీటికి ఖర్గే, రాహుల్ ఆమోదం తప్పనిసరి కావడంతో వారితో భేటీ అయ్యాక మంత్రివర్గంలోని పేర్లను అధికారికంగా ప్రకటిస్తారని తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. దీంతో పలువురు ఎమ్మెల్యేలు పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుత కేబినెట్‌లో ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. మంత్రివర్గ విస్తరణలో ఈ జిల్లాలకు ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంది.

# మే 27న బోధన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న మాజీ మంత్రి, జిల్లా ఇంచార్జ్ ఎమ్మెల్సీ**

బోధన్ పట్టణం, మే 25 సమయం న్యూస్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బోధన్ నియోజకవర్గం బోధన్ మండలం, బోధన్ పట్టణం మరియు సాలూర మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, కార్యకర్తల కోసం ప్రత్యేక సమావేశం మే 27, 2025 మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతోంది. ఈ సమావేశం బోధన్ పట్టణంలోని షర్బతికినాల్ రోడ్డు లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ (మందిర్) వేదికగా జరుగనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమ వివరాలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినుద్దీన్, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. వారు మాట్లాడుతూ, పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, రాబోయే స్థానిక ఎన్నికల వ్యూహం మరియు పార్టీ బలాన్ని పటిష్టం చేసే అంశాలపై ఈ



సమావేశంలో చర్చ జరుగుతుందని తెలిపారు. కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, యువ నాయకులు తప్పక హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, నాయకులు తూము శరత్ రెడ్డి, అంకుదాము తదితరులు పాల్గొన్నారు.

# అడవిని అంటిపెట్టుకుని, అడవిని పరిరక్షిస్తున్న ప్రకృతి ప్రేమికులైన ఆదివాసుల హననం దారుణం

* **ప్రాచీన కాలం నుండి వారసత్వంగా వస్తున్న ప్రకృతి వైవిధ్యాన్ని, వైద్యాన్ని అభివృద్ధి చేసుకుందాం. అడవులను, ఆదివాసులను కాపాడుకుందాం.**
* **ప్రకృతి - ఆరోగ్య రాష్ట్ర మహాసభలో ప్రకృతికవి జయరాజు పిలుపు.**





ఆకలి సమస్య పరిష్కారానికి వచ్చిన హరిత విప్లవం నేడు ప్రాణగండంగా మారింది. ఆహారంలోకి పరోక్షంగా పంపబడిన విషం సమాజాన్ని అనారోగ్యపాలు చేసింది. ఈ అనారోగ్య సమస్యను సొమ్ము చేసుకుంటూ మెడికల్ మాఫియా విలయతాండవం చేస్తుంది. ఈ సందర్భంగా ప్రకృతే వైద్యుడు ఆహారమే ఔషధం అని సూత్రంగా పనిచేస్తూ, ప్రాచీన ఆయుర్వేద ఆరోగ్య ధర్మాలను ప్రచారం చేస్తూ, సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం పనిచేస్తుంది. 40 రోజులుగా ఆహార దీక్షల ముగింపు సందర్భంగా ఓయూ ఇంజనీరింగ్ కాలేజీలోని ఈసీఈ ఆడిటోరియంలో ప్రకృతి ఆరోగ్య మహాసభను నిర్వహించారు. సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం నిర్వాహకులు, ప్రకృతి వైద్యులు టి.వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకృతికవి జయరాజు మాట్లాడుతూ సహజసిద్ధమైన, స్థిరమైన ఆరోగ్యానికి ప్రకృతి ఔషధాలు ముఖ్యమైనవి. ఆ ఔషధాలను అందించే అడవి అత్యంత ముఖ్యమైనది. ఆ అడవులను, ఆదివాసులను కాపాడుకోవాల్సిన పరిస్థితులలో ఈ ప్రకృతి ఆరోగ్య రాష్ట్ర మహాసభ జరపడం ప్రత్యేకమైన అంశమని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రకృతిని పరిరక్షించే ఉద్యమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సామాజిక మనుగడకు ప్రధాన ఆధారమైన ప్రకృతి వనరులను కాపాడడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనిక ఎరువులను వినియోగించడం వల్ల భూమి సారవంతమైన జీవాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మన చుట్టూ ఉన్న సమాజం ఆరోగ్యంగా ఉంటేనే మనం, మన కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ప్రకృతిలో స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం లభించడం లేదన్నారు. ఈ పరిస్థితులు భవిష్యత్తు తరానికి మరింత ప్రమాదకరంగా తయారు కాబోతున్నాయని తెలియజేశారు. అడవులన్నీ పెట్టుబడిదారులకు దారా తత్త్వం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీవితం ప్రకృతి వెలిగించిన ప్రాణం లాంటిదని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ ప్రకృతి జీవన విధానం ప్రకృతి వైద్యం ప్రజా ఉద్యమంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ పర్యావరణవేత్త, అడవి సృష్టికర్త జడ్చర్ల సత్యనారాయణ మాట్లాడుతూ అడవులకు మనసే ప్రమాదకరంగా మారుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదర్శ రైతు లావణ్య రెడ్డి మాట్లాడుతూ మనిషి ప్రస్తుత ఆధునిక కాలంలో వినియోగిస్తున్న పద్ధతుల ద్వారా ప్రతిరోజు 25 గ్రాముల కెమికల్ ను తన శరీరంలోకి పంపుతున్నాడని వివరించారు. వ్యవసాయాన్ని రసాయనిక విలువలు ద్వారా నిర్వహించడం వలన భూమిలోని సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలియజేశారు. భూమి ఆరోగ్యంగా ఉండాలని, భూమిలో పండే పంట ఆరోగ్యంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తాను 30 రకాల పంటలను పండిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ హిప్నాటిస్టు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ మనం ప్రతిరోజు అనేక విధాలుగా ప్రకృతిని నాశనం చేస్తున్నప్పటికీ ప్రకృతి మనల్ని నిరంతరం కాపాడుతూనే ఉందని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ పిసివి స్వామి, డాక్టర్ సుగుణ రావు, డాక్టర్ ఎల్ వెంకన్న, డాక్టర్ ఆరూర్ సుధాకర్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణవేత్త పద్మా రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ దుబ్బ రంజిత్, ఉద్యమకారులు జాల లింగయ్య, ప్రజా కవి కళాకారుడు అర్జున్ రావు, జన సమితి నేత ఎం నరసయ్య, మాట్లాడుతూ అమ్మ, అడవి, ప్రకృతికి విడదీయలేని సంబంధం ఉందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ఆరోగ్యాన్ని కార్పొరేటర్ సంస్థలు వ్యాపారమయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**-డా. దుబ్బ రంజిత్**
**ఉస్మానియా యూనివర్సిటీ.**





# ఆ విద్యార్థుల వివరాలు నాకు కావాలి: ట్రంప్

వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విదేశీ విద్యార్థుల విషయంలో తమ ప్రభుత్వం తీసుకున్న వైఖరిని ఆయన గట్టిగా సమర్థించుకున్నారు. హార్వర్డ్‌లో దాదాపు మూడో వంతు మంది విదేశీ విద్యార్థులేనని, వారి వల్ల విశ్వవిద్యాలయానికి ఆర్థికంగా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా, ఆ విద్యార్థులు వస్తున్న కొన్ని దేశాలు అమెరికాకు మిత్రదేశాలు కాకపోవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశాలపై ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. "హార్వర్డ్‌లో దాదాపు 31 శాతం మంది విద్యార్థులు విదేశీయులేనని, వారి విద్య కోసం ఆయా దేశాలు, కొన్ని సందర్భాల్లో అమెరికాకు ఏమాత్రం స్నేహపూర్వకంగా లేని దేశాలు కూడా ఒక్క పైసా చెల్లించడం లేదని, భవిష్యత్తులో చెల్లించే ఉద్దేశం కూడా వాటికి లేదని హార్వర్డ్ ఎందుకు చెప్పడం లేదు? ఈ విషయం మాకెవరూ చెప్పలేదు!" అని ట్రంప్ ప్రశ్నించారు. విశ్వవిద్యాలయానికి అమెరికా ప్రభుత్వం బిలియన్ల కొద్దీ డాలర్ల నిధులు సమకూరుస్తున్నప్పటికీ, విదేశీ విద్యార్థుల గురించి అడిగిన సమాచారం ఇవ్వడంలో హార్వర్డ్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ట్రంప్ విమర్శించారు. "ఆ విదేశీ విద్యార్థులు ఎవరో తెలుసుకోవాలనుకుంటున్నాం.



# జీతం కంటే ప్రయోజనాలే
# ముఖ్యమంటున్న ఉద్యోగులు

పెరుగుతున్న జీవన వ్యయం, మారుతున్న పనితీరు కారణంగా దేశంలోని చాలామంది ఉద్యోగుల ప్రాధాన్యతలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఓ నివేదిక తెలిపింది. ప్రముఖ స్టాఫింగ్ సొల్యూషన్స్, హెచ్ఆర్ సేవల సంస్థ జీనియస్ కన్సల్టెంట్స్ చేసిన సర్వేలో 74 శాతం మంది కొంచెం తక్కువ జీతం ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో ఎక్కువ ప్రయోజనాలు పని చేస్తున్న కంపెనీ నుంచి ఆశిస్తున్నారు. ముఖ్యంగా ఆరోగ్య బీమా, రిటైర్‌మెంట్ ప్లానింగ్, ఎడ్యుకేషనల్ సపోర్ట్ వంటి దీర్ఘకాల ప్రయోజనాలు కల్పిస్తే కొంత తక్కువ జీతమైనా సరే పనిచేసేందుకు సిద్ధమని ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం 32 శాతం మంది ఉద్యోగులు మాత్రమే ఇప్పుడున్న ప్రయోజనాలతో కూడిన ప్యాకేజీ పట్ల సానుకూలంగా ఉన్నారు. 61 శాతం మంది ఇప్పుడు కల్పించే ప్రయోజనాలు సరిపోవని చెప్పారు. 54 శాతం మంది తాము పని చేసే కంపెనీలు వెల్‌నెస్ ప్రోగ్రామ్‌లను అమలు చేస్తున్నాయి, కాన్నీ మానసిక, ఆర్థిక అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని తెలిపారు. హైబ్రిడ్, రిమోట్ వర్క్ కారణంగా ఆర్థిక విషయాల్లో ఆదాకు అవకాశం ఉందని 84 శాతం మంది చెప్పారు. అలాగే, పనితీరు ఆధారిత బోనస్‌లు, ప్రోత్సాహకాలు ఆర్థిక పరమైన భరోసా కల్పిస్తాయని 73 శాతం మంది ఉద్యోగులు పేర్కొన్నారు.

## బిజినెస్
BUSINESS

# ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ భారత్



జపాన్‌ను అధిగమించి భారత్ ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం శనివారం ప్రకటించారు. నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. భారత జీడీపీ ఇప్పుడు 4 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. భారత్ కంటే ముందు అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే పెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఉన్నాయని బీవీఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. అంతర్జాతీయంగా అస్థిరత, సవాళ్లు ఉన్నప్పటికీ భారత ఆర్థికవ్యవస్థ స్థిరంగా రాణిస్తోందని, ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచిందని తెలిపారు. ముఖ్యంగా పెట్టుబడులకు కీలక గమ్యంగా భారత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించడం ద్వారానే ఈ మైలురాయిని సాధించగలిగినట్టు ఆయన వివరించారు. మూడేళ్లలో జర్మనీ వెనక్కి ఐఎంఎఫ్ గణాంకాల ఆధారంగా దేశ ఆర్థిక ఆర్థిక వృద్ధిపై స్పష్ట వస్తుందని, ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్‌లో మనం అమెరికా, చైనా, జర్మనీ తర్వాతి స్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. ఇదే తరహా వృద్ధిని కొనసాగించగలిగితే మరో రెండున్నర, మూడేళ్లలో జర్మనీని కూడా అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారగలమని సుబ్రమణ్యం అభిప్రాయపడ్డారు. దీనికోసం ప్రభుత్వం మూలధన కేటాయింపులను పెంచడం, వ్యాపారాల నిర్వహణను సులభతరం చేయడం, వ్యాపార నిర్వహణ ఖర్చులను తగ్గించడం, తయారీకి ఎక్కువ ప్రాధాన్యత, ప్రపంచ మార్కెట్ లక్ష్యంగా పని చేయడం వంటి నిర్ణయాలతో దీన్ని సాధించగలమని అన్నారు. ప్రస్తుతం దేశ అనుసరిస్తున్న డిజిటల్ వృద్ధి ద్వారా వచ్చే పదేళ్ల కాలంలో భారత ఎదుగుదలకు అత్యంత కీలకమని సుబ్రమణ్యం తెలి పారు. ఈ సందర్భంగా అమెరికాలో విక్రయించే యాపిల్ ఫోన్‌లను భారత్ లేదా మరెక్కడైనా తయారు చేయొద్దని, అమెరికాలోనే వాటిని తయారు చేయా లని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల గురించి అడిగిన ప్రశ్నకు.. టారిఫ్‌ల గురించి ఇప్పటికీ సరైన స్పష్టత లేదు. అయితే, ఇప్పుడున్న పరిస్థితుల్లో అత్యంత చౌకగా తయారీని అందించగల దేశం ఏదైనా ఉందంటే అది భారత్ మాత్రమేనని సుబ్రమణ్యం స్పష్టం చేశారు. ప్రభుత్వ అసెట్ మానిటైజేషన్ ప్లాన్ కొత్త దశను సిద్ధం చేస్తున్నామని, ఆగస్టులో దాని గురించి ప్రకటిస్తామని కూడా ఆయన చెప్పారు.

# ఆధార్ కార్డుతో పనిలేదు...
## త్వరలోనే ఆధార్ క్యూఆర్ కోడ్ సిస్టం ప్రవేశపెట్టనున్న కేంద్రం..




ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్క చిన్న పనికి ఆధార్ కార్డును ప్రూఫ్ గా చూపించడం అనేది తప్పనిసరి అయిపోతోంది. హోటల్లో రూమ్ బుక్ చేసుకోవడం దగ్గర నుంచి బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసుకునే వరకు ఆధార్ కార్డు అనేది తప్పనిసరి అయిపోయింది. ఇక సిమ్ కార్డులతో పాటు ఇతర అన్ని పనులకు ఆధార్ అనేది తప్పని సరి అయిపోయింది. ఆధార్ కార్డు ఎక్కడపడితే అక్కడ వాడితే ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఎందుకంటే ఆధార్ అనేది మీ పూర్తి వివరాలను వారికి తెలియజేయడమే అని అర్థం ఇందులో బయోమెట్రిక్స్ కూడా ఉంటాయి. వీటిని సంఘవిద్రోహక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉంటుంది కనుక, ఈ సమస్య నుంచి బయటపడేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త ప్లాన్ ప్రారంభించింది. ఇక నుండి ఫిజికల్ ఆధార్ కార్డు తో పని లేకుండా కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త ప్లాన్ సిద్ధం చేసింది. ఎక్కడైనా సరే ఇక్కడి నుండి ఫిజికల్ ఆధార్ కార్డు తో పని లేకుండా చేయనుంది. అంతేకాదు జిరాక్స్ కాపీతో కూడా పని లేదన్నమాట. ఎందుకంటే ప్రభుత్వం కొత్తగా ఆధార్ యాప్ ను కేంద్రం తీసుకురాబోతుంది. ఇది ఎలా పని చేస్తుందంటే, ఉదాహరణకు మనం షాపుల్లో ఎలాగైతే క్యూఆర్ కోడ్ వాడుతుంటామో అలాగే ఉంటుంది. యూపిఐ యాప్స్ ద్వారా ఈ క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి డబ్బులు పంపిస్తాం కదా సరిగ్గా అలానే అన్ని చోట్ల, భవిష్యత్తులో ఆధార్ క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఉదాహరణకు హోటల్ లో రూం కోసం ఖచ్చితంగా ఆధార్ అడుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ క్యూఆర్ కోడ్ వల్ల మీరు సింపుల్ గా ఆధార్ యాప్ ఓపెన్ చేసి స్కాన్ చేస్తే చాలు స్కాన్ చేసిన వెంటనే ఫేషియల్ రికగ్నిషన్ అడుగుతుంది.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక





ఒకప్పుడు చందమామను చూపిస్తూ.. గోరుముద్దలు తినిపించేది అమ్మ! పిల్లాడు ఆరోగ్యంగా పెరిగేవాడు. ఇప్పుడు.. సెల్‌ఫోన్ చేతికిచ్చి, ముద్దలు తినిపిస్తుంది. నాన్నేమో.. ట్యాబ్ చూపిస్తూ లాల పోస్తున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదుగుతున్న చిన్నారులను.. పసితనంలోనే అనేక రుగ్మతలు చుట్టుముడుతున్నాయి. పెరుగుతున్న సాంకేతికత కొన్నిరకాల వ్యాధులకు కారణం అవుతున్నది. అందులో ఒకటి ఆటిజం. సెల్‌ఫోన్లు, ట్యాబ్‌ల వాడకం పెరిగేకొద్దీ ఆటిజం సమస్య హెచ్చుతున్నది.

# ఆటిజం.. అరువు తెచ్చుకుంటున్నం!

**మన దేశంలో ప్రతి 80మంది చిన్నారుల్లో ఒకరికి ఆటిజం సమస్య ఉండవచ్చనేది ఒక అంచనా. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఆటిజంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా ఏప్రిల్ 2న 'వరల్డ్ ఆటిజం అవేర్‌నెస్ డే' నిర్వహిస్తున్నది. అసలు ఈ ఆటిజం అంటే ఏంటి, అది ఎందుకు వస్తుంది, రావడానికి గల కారణాలేంటి? దాని లక్షణాలు, ఆటిజం వల్ల పిల్లల్లో ఎలాంటి అనారోగ్యం ఏర్పడుతుంది? ఈ సమస్యను ఎలా గుర్తించాలి, నిర్ధారణ పద్ధతులు, చికిత్సా విధానం తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.**

**ఆటిజం** అనేది బయటికి కనిపించే ఒక రకమైన మానసిక వ్యాధి లక్షణం. చాలా ఆటిజం కేసుల్లో మాటలు మొదట్లో వస్తాయి. కానీ రెండేండ్లు వచ్చేసరికి మాటలు ఆగిపోతాయి. దీనినే 'రిగ్రెషన్' అంటారు. చాలామంది పిల్లల్లో మొదటి రెండేండ్లలోపే ఇది జరుగుతుంది. ఆటిజం సమస్య ఉన్న చిన్నారుల్లో నాలుగైదు ప్రధాన లక్షణాలు కనిపిస్తాయి.

1. భావ వ్యక్తీకరణ లేకపోవడం. అది భాష పరంగా గానీ, హావభావాలు వ్యక్తపరచడంలో గానీ సమస్య ఉంటుంది. అంటే వాళ్లు సరిగ్గా మాట్లాడలేరు.
2. ఇతరుల భావాలను గ్రహించలేరు. అంతేకాదు వారి భావోద్వేగాలను వ్యక్తపర్చలేరు.
3. సామాజిక బాంధవ్యాలు తెలియదు. అంటే ఇతరులతో కలిసి ఆడుకోవడం, కలివిడిగా ఉండటానికి ఇష్టపడరు. ఒంటరిగా ఉండాలని కోరుకుంటారు.
4. చేసిన పనినే మళ్లీ మళ్లీ చేస్తుంటారు.
5. ఈ చిన్నారుల్లో మానసిక పరిణతి తక్కువగా ఉంటుంది.

ఈ లక్షణాలన్నీ ఆటిజం పిల్లల్లో ప్రాథమికంగా కనిపిస్తుంటాయి. ఈ సమస్యలతో సతమతమవుతున్న వారిని ఆటిజం బాధితులుగా పరిగణిస్తారు.



### కారణాలు

- ఆటిజం సమస్యకు ఒక ప్రత్యేకమైన కారణమని ఏదీ లేదు. సాధారణంగా 9 నెలల నుంచి 18 నెలలు వచ్చే వరకు పిల్లలు భావాలను వ్యక్తీకరించడంతో పాటు, గ్రహించడం, భాష నేర్చుకోవడం చేయగలుగుతారు. ఈ వయసులో చిన్నారులకు ఫోన్‌లు, టీవీ, ట్యాబ్ లాంటివి అలవాటు కావడం వల్ల భావ వ్యక్తీకరణ, భాష నేర్చుకోవడం దెబ్బతింటుంది. స్క్రీన్ టైమ్‌కి అలవాటు పడితే ఈ సమస్యలు వస్తాయి.

అమెరికన్ పీడియాట్రిక్ సొసైటీ ప్రకారం మొదటి 3 సంవత్సరాల వరకు పిల్లలను ఫోన్, టీవీకి దూరంగా ఉంచడం మంచిది. వాటికి అలవాటుపడితే ఆటిజం వచ్చే ప్రమాదం ఉందని సదరు సొసైటీ హెచ్చరించింది.

- బహుళ భాషలను నేర్చుకోవాల్సి రావడమూ పిల్లల్లో ఆటిజం సమస్యకు కారణం కావొచ్చు. చిన్నారులకు మాటలు వచ్చే క్రమంలో.. తల్లిదండ్రులు వేర్వేరు భాషల్లో మాట్లాడటం వల్ల, పిల్లలకు ఏ భాషను స్వీకరించాలో అర్థం కాదు. వాళ్లు అయోమయానికి గురై భాషపై పట్టుచిక్కకపోవడం వల్ల ఆటిజానికి గురయ్యే అవకాశాలు ఉంటాయి.
- యాంటీ బయోటిక్స్ లాంటి ఔషధాలు ఎక్కువగా వాడటం కూడా ఆటిజానికి దారి తీయొచ్చు.
- ఐవీఎఫ్ ద్వారా జన్మించిన పిల్లల్లో కూడా ఆటిజం రిస్క్ కనిపిస్తున్నది.
- 18 నెలల వయసులో పిల్లలకు ఇచ్చే ఎంఎంఆర్ టీకా వల్ల కూడా ఆటిజం వస్తుందనేది ప్రజల్లో ఉన్న ఒక అపోహ మాత్రమే. దానికి సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలు లేవు.

గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. పిల్లల పెంపకంలో పెద్దల పాత్ర అధికంగా ఉండేది. అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య, మేనమామ, అత్తయ్య, చిన్నాన్న, పిన్ని... ఇలా ఎవరో ఒకరు పిల్లలతో సమయం గడిపేవారు. అప్పట్లో సెల్‌ఫోన్‌లు, ట్యాబ్‌ల ఊసే లేదు. మనుషుల మధ్య కమ్యూనికేషన్ ఎక్కువగా ఉండేది. నిరంతరం వారి మధ్య ఉండటం వల్ల పిల్లల్లో భాషా వికాసం బాగా ఉండేది. హావభావాల వ్యక్తీకరణతో పాటు మానసిక పురోగతిలోనూ వయసుకు తగ్గ పరిణతి కనిపించేది. కానీ, ఇప్పుడు ఉమ్మడి కుటుంబాల ఉనికి గణనీయంగా తగ్గిపోయింది. నూటికి 90 శాతం న్యూక్లియర్ ఫ్యామిలీలే ఉంటున్నాయి. దీనికితోడు తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగాలు చేయడం వల్ల పిల్లలు అధిక సమయం ఒంటరిగా గడపాల్సి వస్తున్నది. మనుషులతో కన్నా డిజిటల్ కమ్యూనికేషన్ ఎక్కువైంది. ఏడాది వయసున్న పిల్లలు కూడా సెల్‌ఫోన్, ట్యాబ్‌తో ఆడుకోవడం కనిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితులు సైతం ఆటిజానికి దారితీసే అవకాశాలు లేకపోలేదు.

### రోగ నిర్ధారణ పద్ధతులు

**ప్రత్యేక** లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించాలి. ఆటిజాన్ని నిర్ధారించేందుకు ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఎలాంటి వైద్య పరిజ్ఞానం గానీ, రోగ నిర్ధారణ పద్ధతులు గానీ అందుబాటులో లేవు. కేవలం అనుభవజ్ఞులైన సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు మాత్రమే సమస్యను కొన్ని రకాల పరీక్షల ద్వారా నిర్ధారించగలరు.

### లక్షణాలు

- పిల్లలు తల్లిదండ్రుల కండ్లలోకి కూడా నేరుగా చూడలేకపోవడం
- పేరుపెట్టి పిలిచినా వెంటనే స్పందించకపోవడం
- ఇతర పిల్లలతో కలిసి ఆడుకోకపోవడం
- ఒంటరిగా ఉండేందుకే ఇష్టపడటం
- ఒకే రకమైన బొమ్మతో మాత్రమే ఆడుకోవడం, మరో బొమ్మ ఇస్తే తీసుకోకపోవడం
- కొందరు పిల్లల్లోనైతే స్పర్శ, వాసన, చూపు, వినికిడి వంటి జ్ఞానేంద్రియ వ్యవస్థ అసంబద్ధంగా ఉంటుంది.

ఈ లక్షణాలన్నీ మొదటి మూడు సంవత్సరాల్లోపు కనిపిస్తాయి.

### చికిత్సా పద్ధతులు

ఆటిజానికి సంబంధించిన లక్షణాలను ఎంత త్వరగా గుర్తించి, సరైన థెరపీలను అందించగలిగితే అంత మంచిది. 6 నెలల్లోనే 50 శాతం సమస్యను నివారించవచ్చు. కనీసం 3 సంవత్సరాల్లోపు సమస్యను గుర్తించి చికిత్స అందిస్తేనే ఫలితం ఉంటుంది. ఈ 3 సంవత్సరాల గోల్డెన్ టైమ్ దాటిపోతే ఎలాంటి చికిత్సలు అందించినా ఫలితం ఆశించిన మేరకు ఉండకపోవచ్చు. ఆటిజం బాధిత చిన్నారులకు ప్రధానంగా మూడు రకాల థెరపీలతో చికిత్స అందిస్తారు. అందులో 1.ఆక్యుపేషనల్ థెరపీ 2. బిహేవియర్ థెరపీ 3. స్పీచ్ థెరపీ

### 1.ఆక్యుపేషనల్ థెరపీ:

పిల్లల్లో ప్రారంభ దశలో జ్ఞానేంద్రియాలు అసంబద్ధంగా ఉన్నట్లు గుర్తిస్తే, ఆక్యుపేషనల్ థెరపీ అందించవచ్చు. దీని వల్ల ఐదు జ్ఞానేంద్రియాలు నియంత్రణలోకి వచ్చి, సమస్య దాదాపుగా పరిష్కారమవుతుంది.



### 2.బిహేవియర్ థెరపీ:

బిహేవియర్ థెరపీతో పిల్లల అసాధారణ ప్రవర్తనకు సంబంధించిన సమస్యలు పరిష్కరించవచ్చు.

### 3. స్పీచ్ థెరపీ:

ఆటిజం పిల్లల విషయంలో స్పీచ్ థెరపీ చాలా ముఖ్యమైంది. మొదటి రెండు థెరపీలు... అంటే ఆక్యుపేషనల్ థెరపీ, బిహేవియర్ థెరపీల తర్వాతే స్పీచ్ థెరపీ ఇవ్వాల్సి ఉంటుంది. అప్పుడే ఇది ప్రభావవంతంగా పనిచేస్తుంది.

### సలహాలు

- ప్రారంభ దశలోనే గుర్తించి నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.
- మూడేండ్లలోపు పిల్లలను బ్లూ లైట్‌కు దూరంగా ఉంచాలి. అంటే సెల్‌ఫోన్స్, ట్యాబ్స్, టీవీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఇవ్వకూడదు.
- పిల్లలకు ఎలక్ట్రానిక్ పరికరాలు ఇచ్చి, ఒంటరిగా వదిలేయకుండా వారితో తల్లిదండ్రులు లేదా ఇతర కుటుంబ సభ్యులు గడపడం ఉత్తమం.



# ఎండలో తప్పు చేయకండి!

**ఎండాకాలం వచ్చిందంటే చర్మానికీ, శరీరానికీ అవసరాలు మారతాయి. దానికి తగ్గట్టు కొన్ని విషయాల్లో మనమూ మారతాం. అక్కడే తప్పు చేసే అవకాశం ఉంది. ఇవి అవసరాలు కాదు, అనర్థాలు అంటున్నారు చర్మ, ఆరోగ్య నిపుణులు.**

### ఇంట్లో అక్కర్లేదు

సన్‌స్క్రీన్ బయటికెళ్లేప్పుడు మాత్రమే రాసుకోవాలి. ఇంట్లో ఉన్నా, కారులో వెళ్తున్నా అక్కర్లేదు అనుకోవడం అపోహ మాత్రమే. మనం ఎక్కడ ఉన్నా మన చుట్టూ ఉండే వెలుతురులో చర్మానికి హాని చేసే అతినీల లోహిత కిరణాలు ఉంటాయి. కాబట్టి తప్పకుండా ఈ సమయంలో సన్‌స్క్రీన్ వాడాలి.

### కడుగుతూనే ఉండాలి

ఎండాకాలం వచ్చిందంటే అదేదో యాడ్‌లో 'కడుగు బాబు కడుగు' అన్నట్టు మొహాన్ని మాటిమాటికీ నీళ్లతో కడుగుతుంటారు. ఇది ఎండవేళ చర్మానికి హాయిని కలిగించి, తేమగా ఉంచుతుందని అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. ఇలా మాటిమాటికీ నీటితో చర్మాన్ని కడగడం వల్ల 'ట్రాన్స్ ఎపిడెర్మల్ వాటర్ లాస్ (టీఈడబ్ల్యూఎల్)' అని పిలిచే ప్రత్యేక పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో చర్మం తేమను కోల్పోయి పొడిబారుతుంది.

### అదైతే చాలు

వేసవిలో ఏ వీధి మూలన చూసినా మజ్జిగ, పుదీనా రసం కుండలు, జీరా నీళ్లు, నిమ్మరసాలు దొరుకుతుంటాయి. ఎండవేళ చలువ చేస్తాయన్న ఉద్దేశంతో వాటిని స్వేచ్ఛగా తాగుతుంటారు. కానీ, ఇలా బయట దొరికేవి తాగేప్పుడు అక్కడ ఎంత పరిశుభ్రత పాటిస్తున్నారు, ఎలాంటి నీళ్లు వాడుతున్నారులాంటివి గమనించాలి. లేకపోతే పొట్టకు లేనిపోని తంటా తెచ్చినట్టే.

### అన్నీ తాగొచ్చు

ఎండవేళ శరీరంలో నీటి స్థాయుల్ని నిలిపి ఉంచేందుకు ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలి. కాబట్టి మంచీ చెడులతో సంబంధం లేకుండా ఏమైనా తాగొచ్చు అనుకోవడం పొరపాటు. కేవలం మజ్జిగ, కొబ్బరినీళ్ల లాంటి సంప్రదాయ ఆరోగ్యకర పానీయాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. మిల్క్‌షేక్‌లు, శీతల పానీయాల్లాంటి హై క్యాలరీ డ్రింకులను ఏ కాలంలో అయినా పక్కన పెట్టేయాల్సిందే.





# నిద్రలోనూ సుఖం లేదు!

**శారీరక** శ్రమకు, మానసిక ఆందోళనకు చక్కని ఔషధం నిద్ర. ఆరు గంటలు ఆదమరచి నిద్దరోతే.. సమస్యలన్నీ పరారైన అనుభూతి కలుగుతుంది. కానీ, సుఖమెరుగని నిద్ర.. అతివలకు అంతగా అందడం లేదని సర్వేల సారాంశం. స్లీప్ ఫౌండేషన్ ఇచ్చిన నివేదిక.. పురుషుల కన్నా స్త్రీలు నిద్రలేమితో ఎక్కువగా బాధపడుతున్నారని తేల్చింది. ఉద్యోగం, ఇల్లు, పిల్లలు, ఇతర బాధ్యతలతో మల్టీ టాస్కింగ్ చేస్తున్న మహిళలు సరైన నిద్ర లేక సతమతమవుతున్నారని నివేదిక సారాంశం. ఇందుకు కారణాలూ లేకపోలేదు. రుతుక్రమంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్లలో హెచ్చుతగ్గులు నిద్రకు భంగం కలిగిస్తాయి. ముఖ్యంగా రుతుస్రావం ముందు, మెనోపాజ్ సమయంలో వేడి ఆవిర్లు, రాత్రి చెమటలు నిద్రను భంగపరుస్తున్నాయని పరిశోధకులు తేల్చారు. అంతే కాదు గర్భిణిగా ఉన్నప్పుడు హార్మోన్లలో చోటుచేసుకునే మార్పుల కారణంగా శారీరక అసౌకర్యం ఏర్పడుతుంది. ఇది నిద్ర నాణ్యతపై గణనీయంగా ప్రభావం చూపుతుందట. ఈ నిద్రలేమి హృదయ సంబంధ వ్యాధులు, మానసిక రుగ్మతలకు దారి తీస్తుందని ఆరోగ్యరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సుఖనిద్రకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవడం అవసరమని సూచిస్తున్నారు.

# స్నానం తర్వాత బ్రషింగా?

**ఒక్కోసారి** హడావుడిగా, ఏదో ఆలోచనలో ఉండి బ్రష్ చేసుకోలేదనే విషయం మరిచిపోయి స్నానం చేసేస్తుంటాం. తర్వాత గుర్తొచ్చి అప్పుడు బ్రష్ చేసుకుంటాం. ఇది ఎప్పుడో పొరపాటున ఒకసారి జరిగితే పర్వాలేదు. కానీ, అదే అలవాటుగా మారితే మాత్రం చర్మానికి నష్టమేనని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. మనం పళ్లు తోముకున్నప్పుడు బ్యాక్టీరియా నోటి నుంచి చర్మం మీదకు చేరే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల నోటి చుట్టూ, గడ్డం చుట్టూ ఇరిటేషన్ వచ్చే అవకాశం ఉంటుంది. తర్వాత అది నెమ్మదిగా మొటిమలకు కారణమవుతుంది. బ్రష్ చేసే సమయంలో చర్మం మీదికి బదిలీ అయిన బ్యాక్టీరియా వల్ల చర్మం మీద పగుళ్లు కూడా ఏర్పడవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అందుకే స్నానానికి ముందే బ్రష్ చేసుకోవడం సురక్షితం. ఒకవేళ స్నానం తర్వాత బ్రష్ చేయాల్సి వస్తే ముఖాన్ని మరోసారి సబ్బుతో లేదా ఫేస్‌వాష్‌తో శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు.



# ముందే తినేయాలి!

**రోజూ వీలైనంత త్వరగా భోజనంచేస్తే గుండె రక్తనాళాల వ్యాధుల ముప్పు తగ్గుతుందట. నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం కోసం పరిశోధకులు 1,03,389 మంది నుంచి ఆహార విధానాలు, గుండె రక్తనాళాల జబ్బులకు సంబంధించిన సమాచారం సేకరించారు. వీరిలో 79 శాతం మంది మహిళలే. పరిశోధనలో పాల్గొన్నవాళ్ల సగటు వయసు 42 ఏండ్లు..**

**వయసు,** లింగం, కుటుంబ పరిస్థితి మొదలైన సామాజిక పరిస్థితులు, ఆహారంలో పోషకాల నాణ్యత, జీవనశైలి, నిద్రా చక్రాన్ని పరిశోధకులు పరిగణనలోకి తీసుకున్నారు. పొద్దున్నే టిఫిన్ చేయకుండా భోజనం చేసేవారిలో ఒక్కో గంట ఆలస్యానికి గుండె రక్తనాళాల వ్యాధుల తీవ్రత 6 శాతం పెరుగుతుందని పరిశోధకులు కనుక్కొన్నారు. అంటే పొద్దునే 9 గంటలకు తినే వ్యక్తికి 8 గంటలకే తిన్న వ్యక్తితో పోలిస్తే గుండె రక్తనాళాల జబ్బుల ముప్పు 6 శాతం ఎక్కువగా ఉంటుందన్న మాట. 9 తర్వాత ఒక్కో గంట గడుస్తుంటే ఈ ముప్పు 28 శాతం ఎక్కువగా ఉంటుందని అధ్యయనం వెల్లడించింది. అయితే, ముందురోజు రాత్రి చివరి భోజనానికి, తర్వాతి రోజు ఉదయం భోజనానికి మధ్య విరామం ఎక్కువగా ఉంటే గుండె రక్తనాళాల వ్యాధుల ముప్పు తక్కువట. అలా ఈ పరిశోధన రోజూ పొద్దున, సాయంత్రం భోజనాలు వీలైనంత త్వరగా ముగించేయాలని వెల్లడిస్తున్నది. గ్లోబల్ బర్డన్ ఆఫ్ డిసీజెస్ అధ్యయనం ప్రకారం ప్రపంచ ప్రజల్లో మరణాలకు కారణమయ్యే వ్యాధుల్లో గుండె రక్తనాళాల సమస్యలే ముందువరుసలో ఉన్నాయి.



2019లో గుండె సమస్యలతో 18.6 మిలియన్ల మంది మరణించారు. వీటిలో 7.9 శాతం మరణాలకు ఆహారపు అలవాట్లే ప్రధాన కారణంగా నిలిచాయి. అంటే... ''ఈ తరహా వ్యాధుల పుట్టుక, అభివృద్ధిలో ఆహారం కీలకపాత్ర పోషిస్తున్నదని తెలుస్తుంది. పశ్చిమ దేశాల సమాజాల ఆధునిక జీవనశైలి రాత్రి భోజనం మరీ ఆలస్యంగా చేయడం, పొద్దునే టిఫిన్ తీసుకోకపోవడం మొదలైన ఆహారపు అలవాట్లకు దారితీసింది. అయితే, ఉదయం, రాత్రి భోజనాలు వీలైనంత తొందరగా ముగించుకునే అలవాట్లను స్వీకరిస్తే గుండె రక్తనాళాల వ్యాధుల ముప్పు తగ్గించుకోవచ్చు'' అని పరిశోధకులు పేర్కొన్నారు.

# గ్లైఫోసేట్.. గర్భిణులకు ముప్పు

**గ్లైఫోసేట్‌ను** పంటల్లో కలుపు నివారణకు వాడతారు. ఇది పంటలకు హాని కలిగించకుండానే కలుపును నిర్మూలిస్తుంది. కాబట్టి, రైతులు దీన్ని విస్తృతంగా వాడుతున్నారు. ఏండ్ల తరబడి జరిగిన అధ్యయనాల ద్వారా గ్లైఫోసేట్ మనుషుల్లో క్యాన్సర్‌కు కారణం కావచ్చని భావిస్తున్నారు. ఆహారం రూపంలో అంతగా హాని కలిగించనప్పటికీ గ్లైఫోసేట్ ఆధారిత రసాయనాలు మనుషులను వివిధ రకాలుగా ప్రభావితం చేస్తాయి. చర్మం మండుతుంది. శ్వాసిస్తే ముక్కు రంధ్రాల్లో ఇబ్బందిగా ఉంటుంది. కొన్నిసార్లయితే తీవ్రతను బట్టి కాలేయం, కిడ్నీల పనితీరును దెబ్బతీస్తుంది. మరణం కూడా సంభవించవచ్చు. అంతేకాదు... గ్లైఫోసేట్ గర్భిణుల మీద మరింత దుష్ప్రభావం చూపుతుంది. గర్భధారణ సమయం ఏ కొంచెం తగ్గినా కూడా పుట్టబోయే శిశువు జీవితంపై ప్రతికూల ప్రభావాలకు దారితీస్తుంది. పైగా బిడ్డ పుట్టకముందే శాశ్వత నష్టం కూడా జరగవచ్చు. బిడ్డ పుట్టిన తర్వాత కూడా శరీర పెరుగుదలకు సంబంధించిన సమస్యలు తలెత్తుతాయి. గర్భిణులపై గ్లైఫోసేట్ ప్రభావం గురించి అమెరికాకు చెందిన 'ది ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ యూనిట్' జరిపిన సర్వేలో ఈ వివరాలు తెలిశాయి.



అధ్యయనం కోసం పరిశోధకులు 18– 40 సంవత్సరాల మధ్య వయసున్న 77 మంది మహిళల్ని ఎంచుకున్నారు. వీరిని 2015 జూన్ నుంచి 2016 జూన్ వరకు పరీక్షించారు. వీరి మూత్రం నమూనాల్లో దాదాపు 93 శాతం మందిలో గ్లైఫోసేట్ అవశేషాలు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉన్నట్టు గుర్తించారు. పట్టణ మహిళలతో పోలిస్తే గ్రామీణుల్లో ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్టు ఈ అధ్యయనంలో తేలింది. మొదట్లో దీనికి కారణం నీళ్లు కావచ్చని అనుకున్నారు. కానీ కలుపు నివారణకు గ్లైఫోసేట్ వాడటం వల్ల ఆయా పంటలను ఆహారంగా తీసుకోవడంతో ఈ దుస్థితి దాపురించిందని ఇప్పుడు అనుమానిస్తున్నారు. ఇది చిన్న అధ్యయనమే అయినప్పటికీ ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలనేది పరిశోధకుల హెచ్చరిక. మరో విషయం... గర్భిణులు తమ తొలి మూడు నెలల కాలంలో ఈ కలుపు నివారిణికి దూరంగా ఉండాలంటున్నారు పరిశోధకులు. లేదంటే తల్లిపాల ద్వారా కలుపుమందు అవశేషాలు పిల్లలకు చేరుకుంటాయి. కాబట్టి, రైతులు కూడా గ్లైఫోసేట్‌కు ప్రత్యామ్నాయాలను వాడాలి. గర్భిణులు తొమ్మిది నెలలపాటు ఈ కలుపుమందు ప్రభావం అసలే పడకుండా జాగ్రత్త వహించాలని పరిశోధకులు సూచిస్తున్నారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం



# అయోధ్యలో హనుమాన్ గఢీ ఆలయాన్ని సందర్శించిన కోహ్లీ, అనుష్క

ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ దంపతులు ఇటీవల ఆధ్యాత్మిక యాత్రలు చేస్తున్నారు. ఇటీవల కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటి నుంచి కోహ్లీ, అనుష్క జోడీ వరుసగా పలు పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇటీవలే యూపీలోని బృందావన్ ను దర్శించారు. వీరి పర్యటనలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా, కోహ్లీ దంపతులు అయోధ్యలోని ప్రసిద్ధ హనుమాన్ గఢీ ఆలయాన్ని సందర్శించారు. ఆలయ పూజారులు వారికి స్వామివారి ప్రసాదమైన పుష్పమాలను అందించి,



అనుష్క నుదుటిపై తిలకం దిద్దారు. భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్న వీరి వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. ఈ దంపతుల ఆధ్యాత్మిక పర్యటనపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. “కోహ్లీలో నాకు నచ్చే అంశాలివే” అని ఒకరు వ్యాఖ్యానించగా, “మత విశ్వాసాలు, దేవుడి కంటే ఏ ట్రోఫీ గొప్పది కాదు, సరైన వ్యక్తిని ఆరాధ్యుడిగా ఎంచుకున్నాను” అని మరో అభిమాని పేర్కొన్నారు. ఇంకొకరు “కోహ్లీ ఎంతో అదృష్టవంతుడు” అని వ్యాఖ్యానించారు. హనుమాన్ చాలీసాలోని “భూత్ పిశాచ్ (నజర్) నికట్ నహీ ఆవే, మహావీర్ జబ్ నామ్ సునావే” అనే పంక్తులను ఉటంకిస్తూ ఓ నెటిజన్ తన భక్తిని చాటుకున్నారు. విరాట్, అనుష్కల దైవభక్తి పలువురికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# భారీ విజయంతో ఐపీఎల్ నుంచి నిష్క్రమించిన ధోనీ సేన

గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఘన విజయం సాధించింది. 83 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. 231 పరుగుల లక్ష్యఛేదనలో 147 పరుగుల వద్ద గుజరాత్ జట్టు ఆలౌటైంది. సీజన్ చివరి మ్యాచ్ కావడంతో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన చెన్నై బ్యాటర్లు చెలరేగారు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 230 పరుగులు చేశారు. ఆయుష్ మాత్రే (34), కాన్వే (52), ఉర్విల్ పటేల్ (37), శివమ్ దూబె (17), డెవాల్డ్ బ్రెవిస్ (57), రవీంద్ర జడేజా (21) రాణించారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2 వికెట్లు.. సాయి కిశోర్, రషీద్ ఖాన్, షారుక్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. ఇక 231 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టైటాన్స్ జట్టు.. 18.3 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటయ్యింది. ఓపెనర్ సాయి సుదర్శన్ (41) తప్ప.. మిగతావారెవరూ పెద్దగా రాణించలేదు. చివర్లో అర్షద్ ఖాన్ (20) ఫర్వాలేదనిపించాడు. నూర్ అహ్మద్, కాంబోజ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా.. రవీంద్ర జడేజా, 2 వికెట్లు, ఖలీల్ అహ్మద్, పతిరణ చెరో వికెట్ తీశారు.

## సినిమా



షష్టిపూర్తిలో ఆకాంక్ష సింగ్ క్లాసిక్‌గా కనిపిస్తోంది. ఇది ఆమెను సొగసైన మరియు సొగసైనదిగా చేస్తుంది.

# మానస మెస్మరైజింగ్



ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన తెలుగింటి ఆడపిల్ల మానస చౌదరి. యాంకర్‌సుమ కొడుకు రోషన్ హీరోగా వచ్చిన బబుల్ గమ్ మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఒక్క మూవీతోనే ట్రెండింగ్‌లోకి వచ్చిన ఈఅమ్మడు.. తనదైన స్టైల్, అందచందాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత దుల్కర్‌సల్మాన్ హీరోగా వచ్చిన లక్కీ భాస్కర్‌లో ఐటెం సాంగ్‌తో చిందులేసింది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా తన అందాలను ఆరబోస్తూ కుర్రాళ్లకు కనుల విందు అందిస్తోంది. నెట్టింట యాక్టివ్‌గా ఉంటూ తన అప్‌డేట్ ఇస్తుంటుంది. తాజాగా తన మేకప్‌రూమ్ కనిపించేలా మెస్మరైజింగ్‌పిక్స్‌పోస్ట్ చేసింది మానస. తన అందాలను సెల్‌ఫోన్‌లో బంధిస్తూ సెల్ఫీ తీసుకుంది. తన ఒంపు సొంపులు హైలెట్ అయ్యేలా ఫొటోకి పోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్‌మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.




# ‘బలగం’ నటుడి కన్నుమూత

‘బలగం’ సినిమాలో చిన్న తాత పాత్ర పోషించిన నటుడు జీవీ బాబు కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన వరంగల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలిసి చిత్ర దర్శకుడు వేణు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. జీవీ బాబు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ‘‘జీవీ బాబు గారు ఇకలేరు. ఆయన జీవితం మొత్తం నాటక రంగంలోనే గడిపారు. చివరి రోజుల్లో ఆయన్ని ‘బలగం’తో వెండితెరకు పరిచయం చేసే భాగ్యం నాకు దక్కింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను’’ అని తెలిపారు.

# క్రేజీ ఆఫర్!



‘ఇచ్చట వాహనములు నిలుపరాదు’ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ మీనాక్షి చౌదరి.. రెండో సినిమాతోనే మాస్ మహరాజ్ రవితేజతో ‘ఖిలాడీ’లో చాన్స్ కొట్టేసింది. గతేడాది ‘లక్కీ భాస్కర్’తో భారీ హిట్‌ని తన ఖాతాలో వేసుకుంది. వరుణ్ తేజ్ చేసిన ‘మట్కా’ బోల్తా కొట్టేసినా.. ఈ ఏడాది ‘సంక్రాంతికి వస్తున్నాం’ మూవీ మీనాక్షి కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ‘జాతిరత్నాలు’ ఫేమ్ నవీన్ పోలిశెట్టితో ‘అనగనగా ఓ రాజు’ చేస్తోన్న మీనాక్షి.. ఇటీవలే నాగచైతన్య 24వ చిత్రంలో చాన్స్ కొట్టేసింది. టాలీవుడ్‌లో తనేంటో నిరూపించుకున్న ఈభామ.. లేటెస్టుగా కోలీవుడ్‌ని టార్గెట్ చేసింది. ‘కోలై’ మూవీతో తమిళ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి గతేడాది ‘గోట్’, ‘సింగపూర్ సెలూన్’ చిత్రాల్లోనూ నటించింది. అయితే తాజాగా ఊహించని ఆఫర్ ఆమెను వరించింది. కోలీవుడ్ అగ్రహీరో చియాన్ విక్రమ్ సరసన ఆమె నటించనుంది. మావీరన్, మండేలా చిత్రాలను డైరెక్ట్ చేసిన మడొన్నే అశ్విన్.. విక్రమ్‌తో ఓ సినిమా చేయనున్నాడు. ఇందులో హీరోయిన్‌గా మీనాక్షిని తీసుకున్నట్లు కోలీవుడ్ టాక్. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. అందం, అభినయం ఉన్న మీనాక్షికి కోలీవుడ్‌లో హిట్ దక్కుతుందో లేదో చూడాలి.

# శింబు ఎమోషనల్

చెన్నైలో జరిగిన ‘థగ్ లైఫ్’ ఆడియో రిలీజ్ ఈవెంట్ లో తమిళ హీరో శింబు ఎమోషనల్ అయ్యారు. తన సినీ కెరీర్ లో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ వేదికపైనే కన్నీరు పెట్టుకున్నారు. ఈసందర్భంగా ‘బీప్‌సాంగ్’, రెడ్‌కార్డ్ వివాదాలపై ఆయన మాట్లాడారు. కష్ట సమయాల్లో తల్లిదండ్రులు తనలో ధైర్యం నింపారని తెలిపారు. నటుడిగా కమల్ హాసన్ స్ఫూర్తినిచ్చారని పేర్కొన్నారు. ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని, కమల్ గొప్ప నా



యకుడని కొనియాడారు. మణిరత్నం తెరకెక్కించిన ‘థగ్ లైఫ్’ మూవీ జూన్ 5న రిలీజ్ కానుంది.



# సీఎం కావాలని రాజకీయాల్లోకి రాలేదు : కమల్‌హాసన్

అగ్ర నటుడు కమల్‌హాసన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘థగ్ లైఫ్’. మణిరత్నం దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఆడియో విడుదల కార్యక్రమం శనివారం చెన్నై వేదికగా జరిగింది. ఇందులో పాల్గొన్న కమల్ హాసన్ సినిమాపై ఎంతో నమ్మకంతో ఉన్నట్లు చెప్పారు. తాము గొప్ప సినిమా రూపొందించామని.. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తన రాజకీయ జీవితం పై మాట్లాడారు. పదవుల మీద వ్యామోహంతో తాను పాలిటిక్స్‌లోకి అడుగుపెట్టలేదన్నారు. ‘‘ముఖ్యమంత్రి కావాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టలేదు. తమిళనాడు రాష్ట్ర ప్రజలకు నా వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చా. ప్రజల కోసం మేము వివిధ కార్యక్రమాలు చేస్తున్నాం. నిదానంగా అనుకున్నది సాధిస్తాం. ఈ ప్రయాణంలో నాతో భాగమైన వారికి ధన్యవాదాలు. వాళ్లు అద్భుతంగా వర్క్ చేస్తున్నారు. అందుకు నేనెంతో గర్వపడుతున్నా. శింబు మీరు కూడా మీ వాళ్ల కోసం నిలబడాలి. వాళ్లను అలరించడం కోసం మరింత శ్రమించాలి. మా సినిమా ‘థగ్‌లైఫ్’ విషయంలో నమ్మకంగా ఉన్నాం. ప్రేక్షకులు తప్పకుండా మా చిత్రాన్ని ఆదరిస్తారు. శాటిలైట్, ఓటీటీ హక్కులు మాత్రమే బయటవాళ్లకు అమ్మాను. డిస్ట్రిబ్యూషన్ మేమే చేస్తున్నాం. మేము ఒక మంచి చిత్రాన్ని రూపొందించాం. ప్రేక్షకులు ఆదరిస్తే.. మా నిర్మాణ సంస్థలో ఇలాంటి ఎన్నో గొప్ప చిత్రాలను రూపొందిస్తాం. ఈ సినిమాలో మలయాళ నటుడు జోజూ జార్జ్ కీలక పాత్ర పోషించారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.